**WANTED**

జిల్లాల వారీగా ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ / మండల రిపోర్టర్లు కావలెను.

తెలంగాణ అస్తిత్వానికి మార్గదర్శిగా, ప్రజా గొంతుకగా మీ ముందుకు వస్తున్న "వారధి తెలుగు దినపత్రిక" లో పనిచేయుటకు ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్/మండల రిపోర్టర్లు ను ఆహ్వానిస్తోంది. అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు.. ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.

సంప్రదించాల్సిన నెంబర్లు:
9492580091

Facebook.varadhinews

విశ్వ

# వారధి

తెలుగు దిన పత్రిక

www.varadhinews.com

సంపుటి:1
సంచిక:88
బుధవారం,
04.12.2024


# బీజేపీ చీఫ్‌గా జేజమ్మ..?

త్వరలో కొత్త అధ్యక్షుడి నియామకం
కసరత్తు చేస్తున్న పార్టీ అధిష్టానం
రేసులో నలుగురు ఎంపీలు
పరిగణనలోకి డీకే అరుణ, ఈటల పేర్లు
ఇద్దరిలో ఎవరో ఒకరికి ఇచ్చే ఆలోచన
ఢిల్లీ స్థాయిలో లాబీయింగ్ చేస్తున్న డీకే అరుణ
గతంలో మంత్రి పదవిపై నిరాశ
అధ్యక్ష పీఠమైనా దక్కించుకునేలా స్కెచ్
నెలాఖరులోపు ఖరారయ్యే అవకాశం

వారధి, స్టేట్ బ్యూరో:

అయితే బీసీ సామాజిక వర్గానికి చెందిన వారికే అధ్యక్ష పీఠం ఇస్తారని గతంలో చర్చ జరిగింది. ఈటల రాజేందర్‌అధ్యక్ష పదవి ఖాయమనే చర్చ జరిగింది. అయితే ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో మరో కొత్త పేరు తెరపైకి వచ్చినట్లు తెలుస్తోంది. మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం ఢిల్లీలో లాబీయింగ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు ఎంపీ అరుణ. కేబినెట్ లో చోటు కోసం లాబీయింగ్ కు పాల్పడ్డప్పటికీ అవకాశం రాకపోవడంతో కనీసం బీజేపీ చీఫ్ పదవి అయినా దక్కుతుందనే ఆశతో ఉన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో వీరిద్దరిలో ఎవరో ఒకరి పేరు ఖరారయ్యే అవకాశమున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో మహిళను అధ్యక్షురాలిగా చేస్తే ఎలా ఉంటుందని కేంద్రంలోని అధిష్టానం పెద్దలు ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ మహిళను అధ్యక్షురాలిని చేస్తే డీకే అరుణకు పార్టీ పగ్గాలు దక్కే అవకాశముందని సమాచారం.
జాతీయ సంస్థాగత ఎన్నికల నేపథ్యంలో జాతీయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి లక్ష్మణ్ అన్ని రాష్ట్రాల్లో పర్యటిస్తున్నారు. తెలంగాణ సంస్థాగత ఎన్నికల ఏర్పాట్లలో యెండల లక్ష్మీనారాయణ నిమగ్నమయ్యారు. ఇటీవలే ఆయన బాధ్యతలు స్వీకరించారు. డిసెంబర్ 16నుంచి 30వరకు బూత్ కమిటీలను పూర్తిచేయనున్నారు. బూత్ కమిటీలు పూర్తకాగానే ఢిల్లీలో అన్ని రాష్ట్రాల ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో అధిష్టానం సమావేశం నిర్వహించి మండల, జిల్లా, రాష్ట్ర కమిటీలపై మార్గనిర్దేశం చేయనున్నారు. సంస్థాగత ఎన్నికల్లో భాగంగా ఈ నెల 21న జాతీయ, 27న రాష్ట్ర, డిసెంబర్ 20న జిల్లాస్థాయిలో కార్యశాలలను నిర్వహించనున్నారు.

"తెలంగాణ బీజేపీలో కీలక మార్పులు చోటుచేసుకోబోతున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో పార్టీ కొత్త రథసారథి నియామకం దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. అధ్యక్ష పదవి కోసం భారీ సంఖ్యలో ఆశావాహులు పోటీపడుతున్నప్పటికీ ఇద్దరి పేర్లను బీజేపీ అధిష్టానం పరిగణలోకి తీసుకున్నట్లు సమాచారం. ఈ మేరకు డిసెంబర్ 10 నుంచి 20 వరకు మండల కమిటీలు పూర్తి చేయాలనే భావిస్తున్న బీజేపీ.. ఈ ప్రక్రియ పూర్తికాగానే రాష్ట్ర అధ్యక్షుడిని ప్రకటించనుంది. అయితే ఈ పదవి కోసం ఎంపీలు ఈటల రాజేందర్, రఘునందన్‌రావు, డీకే అరుణ, ధర్మపురి అర్వింద్‌లు పోటీపడుతుండగా తాజాగా రాజాసింగ్, పాయల్ శంకర్ సైతం ఆశిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. వీరంతా ఢిల్లీ వేదికగా లాబీయింగ్ చేపడుతున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది.



# బీసీ రిజర్వేషన్ల కోసం పోరుబాట

- బీసీ మహిళలకు కోటా దక్కేలా ఉద్యమం
- రాష్ట్రంలో లౌకికత్వాన్ని పరిరక్షించాలి
- కాంగ్రెస్ హయాంలో ప్రశాంత జీవనానికి విఘాతం
- దివ్యాంగులను మోసం చేసిన కాంగ్రెస్
- ఏడాది దాటినా రూ.6 వేల ఫించన్లు ఎక్కడ..?
- కేసీఆర్ హయాంలోనే పించన్ల పెంపు
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



వారధి, స్టేట్ బ్యూరో:

స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల పెంపు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తున్నామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. మంగళవారం నాడు ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఆధ్వర్యంలో గంగపుత్ర సంఘం నేతలు ఎమ్మెల్సీ కవితను ఆమె నివాసంలో కలిశారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బీసీ డెడికేటెడ్ కమిషన్‌కు కులగణనపై నివేదిక ఇవ్వడంపై కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ బీసీ మహిళలకు కోటా కల్పించాలని కూడా పోరాటం చేస్తున్నామని చెప్పారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న

..మిగతా 2 లో



# న్యూయార్క్, టోక్యో తరహాలో హైదరాబాద్ అభివృద్ధి

- ముచ్చర్లలో 50 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ
- మౌలిక వసతుల కోసం రూ.7వేల కోట్లు
- తెలంగాణకు కిషన్ రెడ్డి ఏం తెచ్చారు
- మూసీ ప్రక్షాళనను అడ్డుకునేందుకు కుట్రలు
- దమ్ముంటే మోడీని ఒప్పించి నిధులు తేవాలి
- లేదంటే గుజరాత్‌కు వలస పోవాలి
- నగర అభివృద్ధికి బీఆర్ఎస్ చేసిందేమిటి..?
- పాతబస్తీని ఇస్తాంబుల్ చేస్తానని మాటలేమయ్యాయి..
- ప్రతిపక్షాలపై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్

వారధి, స్టేట్ బ్యూరో:

హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. న్యూయార్క్, టోక్యో తరహాలో ప్రపంచంతో పోటీ పడేలా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతున్నామన్నారు. నగరంలో మౌలిక వసతుల కల్పనకు రూ.7వేల

..మిగతా 2 లో



2 లో

## ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి రైట్ రైట్

- అనుమతులిచ్చిన అటవీ శాఖ
- ఎన్‌హెచ్ఏఐ సాంకేతిక అనుమతి రాగానే టెండర్లు
- కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



## పరువు హత్య కేసులో కీలక మలుపు

- భూమి, కులాంతర వివాహం కోసమే చంపేశారు
- కానిస్టేబుల్ హత్య కేసులో తమ్ముడి అరెస్ట్

2 లో



## రేపటి నుంచి ఇందిరమ్మ ఇళ్ల పథకం

2 లో

- ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి
- ఒక్కో నియోజకవర్గానికి 3500 ఇళ్లు
- పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

## ఏడాదిలో 620 మంది రైతుల ఆత్మహత్య

- సంబురాలతో ప్రజాధనం వృథా
- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్
- భ్రమల్లో ముంచుతున్న కాంగ్రెస్ సర్కార్
- బీఆర్ఎస్‌నేత దాసరి మనోహర్ రెడ్డి

2 లో



## "బిల్డ్ నౌ"

- భవనాలు, లే అవుట్ల అనుమతులకు కొత్త సాఫ్ట్‌వేర్
- ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు

2 లో



## తాళ్లతో కట్టేసి.. కత్తులతో పొడిచి బ్యాంకు ఉద్యోగి దారుణ హత్య

- సీసీ కెమెరాల్లో మర్డర్ దృశ్యాలు.. పాత కక్షలే కారణమా..?
- రంగంలోకి ప్రత్యేక బృందాలు

2 లో

# హరీశ్‌రావుపై ఫోన్ ట్యాపింగ్ కేసు

- నా ఫోన్ ట్యాప్ చేశారు
- సిద్ధిపేట కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్ ఫిర్యాదు
- పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు
- ఆయనతో పాటు రాధాకిషన్ రావుపైనా కేసు
- లక్ష తప్పుడు కేసులు పెట్టినా నిన్నొదల
- నీ బండారం మొత్తం బయటపెడతా

సీఎం రేవంత్‌కు హరీష్‌రావు వార్నింగ్

వారధి, స్టేట్ బ్యూరో:

మాజీ మంత్రి హరీష్ రావుపై పంజాగుట్ట పీఎస్ లో కేసు నమోదు అయ్యింది. సిద్దిపేటకు చెందిన కాంగ్రెస్ నాయకులు చక్రధర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. హరీశ్ రావు, టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావు తన ఫోన్ ట్యాపింగ్ చేశారని చక్రధర్ ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు హరీశ్ రావుతో పాటు మాజీ డీసీపీ రాధాకిషన్ పై 120(B),386,409,506 సెక్షన్ల కింద కేసు

..మిగతా 2 లో



## తాళ్లతో కట్టేసి.. కత్తులతో పొడిచి

# బ్యాంకు ఉద్యోగి దారుణ హత్య

**వారధి, స్టేట్ బ్యూరో:**

వరంగల్‌లో కారులో డెడ్‌బాడీ కాలకలం రేపింది. సోమవారం రాత్రి సొంత కారులోనే బ్యాంకు ఉద్యోగి హత్యకు గురయ్యాడు. మంగళవారం మధ్యాహ్నం సమయంలో అటుగా వెళ్లిన కొందరు స్థానికులు కారులో డెడ్ బాడీని గుర్తించి మట్వాడా పోలీసులకు సమాచారం ఇచ్చారు. కాగా కారులో డెడ్ బాడీ లభ్యమైన విషయం వరంగల్ నగరంలో కలకలం రేపుతుండగా.. ఆయన కాళ్లు, చేతులు కట్టేసి హతమార్చిన తీరు గగుర్పాటును కలిగిస్తోంది. కాగా విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. కాగా మృతుడు బ్యాంక్ ఉద్యోగి కావడంతో ఎవరైనా సుపారీ ఇచ్చి మర్డర్ చేయించి అంటారా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

**తెల్లవారుజామునే హత్య..?**

రాజామోహన్ ను కాళ్లు, చేతులను కట్టేసి గుర్తు తెలియని దుండగులు హత్య చేశారు. తాళ్లు, ఇనుప గొలుసులతో బంధించి మరీ కిరాతకంగా హతమార్చారు. రాజా మోహన్ తలపై మూడు చోట్లా, గొంతు సమీపంలో కూడా కత్తి గాట్లు ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. కాగా రాజా మోహన్‌ను తన కారులోనే హత్య చేసి, మంగళవారం తెల్లవారుజామున 3.49 గంటల ప్రాంతంలో ఆ కారును రంగంపేటలో పార్క్ చేసి ఓ వ్యక్తి వెళ్లిపోయాడు.

ఈ దృశ్యాలన్నీ పక్కనే ఉన్న సీసీ కెమెరా పుటేజీలో రికార్డు కాగా.. పోలీసులు ఆ రికార్డును స్వాధీనం చేసుకున్నారు. అందులో ఓ వ్యక్తి బ్లాక్ స్వెట్టర్ ధరించి కారు వద్ద నుంచి వెళ్తున్నట్టు గుర్తించారు. అతడే హత్య చేసి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు సీసీ పుటేజీ ఆధారంగా దర్యాప్తు జరుపుతున్నారు.

**దర్యాప్తు చేపట్టిన పోలీసులు**

కారులో డెడ్ బాడీ ఉన్న విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్, మట్వాడా సీఐ గోపి, ఇతర పోలీస్ అధికారులు హుటాహుటిన ఘటనా స్థలాన్ని పరిశీలించి స్థానికుల ద్వారా వివరాలు సేకరించారు. ఏపీ 36 క్యూ 1546 అనే నెంబర్ గల శాంట్రో కారులో ఉన్న డెడ్ బాడీ ఉన్నట్టు గుర్తించి, మృతుడిని హనుమకొండ శ్రీనగర్ కాలనీకి చెందిన వెలిగేటి రాజా మోహన్‌గా నిర్ధారణకు వచ్చారు.

# బీసీ రిజర్వేషన్ల కోసం పోరుబాట

తరువాయి భాగం

బీసీ ఉద్యమాలకు తాము మద్దతు ఇస్తున్నామని వివరించారు. ఏ అంశాన్ని తీసుకున్నా ఇప్పటివరకు వెనుకడుగు వేయకుండా పోరాటం చేశామని గుర్తుచేశారు. గతంలో తెలంగాణ జాగృతి చాలా సామాజిక అంశాలపై పోరాటం చేసిందని ఉదహరించారు.

రాష్ట్రంలో లౌకికత్వాన్ని కాపాడుకోవాల్సిన అవసరముందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. లౌకికవ్యతిరేక శక్తులపై తాము పోరాటం చేస్తూనే ఉంటామని తెలిపారు. లౌకికత్వాన్ని పరిరక్షించేందుకు కేసీఆర్ ఎనలేని కృషి చేశారని, భవిష్యత్తులోనూ అదే పంథాలో ముందుకెళ్తారని స్పష్టంచేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఏడాది పాలనలో పలు ప్రాంతాల్లో ఐక్యతకు బీటలు వారాయని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రజల ప్రశాంత జీవనానికి విఘాతం కలిగించిందని విమర్శించారు. తెలంగాణ ఫుడ్స్ మాజీ చైర్మన్ మేడె రాజీవ్ సాగర్, క్రిస్టియన్ జేఏసీ అధ్యక్షుడు సాల్మన్‌రాజ్ నేతృత్వంలో క్రైస్తవ సంఘాల ప్రతినిధులు కవితను ఆమె నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణలో లౌకికతత్వ పరిరక్షణపై రాజకీయాలకు అతీతంగా చర్చ జరగాలని ఆకాంక్షించారు. బీజేపీ ప్రోత్సహిస్తున్న విద్వేశానికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. క్రిస్టియన్లకు బీఆర్ఎస్ రాజకీయంగా చాలా అవకాశాలు ఇచ్చిందని గుర్తుచేశారు. కవితను కలిసిన వారిలో క్రిస్టియన్ సంఘాల ప్రతినిధులు శామ్ అబ్రహం, జేకబ్, జవహార్ కెన్నెడీ, ఇజ్రెల్, దేవదానం, సాపా శ్రీనివాస్, అరవింద్, మేజర్ ఫిలిప్ రాజ్, హేమా సునీల్ ఉన్నారు.

**దివ్యాంగులకు రూ.6వేల పెన్షన్ ఎప్పుడు..?**

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగులను మోసగించిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ దివ్యాంగుల సమాఖ్య సంఘం ప్రతినిధులు హైదరాబాద్‌లోని నివాసంలో ఎమ్మెల్సీ కవితను కలిశారు. రాష్ట్రం ఏర్పడే నాటికి రూ.500 ఉన్న దివ్యాంగుల పింఛన్‌ను రూ.4,000కు కేసీఆర్ పెంచిన విషయాన్ని ఈ సందర్భంగా ఆమె గుర్తుచేశారు. దివ్యాంగులకు దేశంలోనే అత్యధికంగా పింఛన్ అందించిన రాష్ట్రంగా తెలంగాణ రికార్డు సృష్టించిందని తెలిపారు. దివ్యాంగుల స్వయం ఉపాధి కోసం సబ్సిడీ రుణాలు, దివ్యాంగుల సంక్షేమ బడ్జెట్‌ను నాలుగు రెట్లు పెంచడం లాంటి అనేక గొప్ప కార్యక్రమాలను కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిందని పేర్కొన్నారు. అయితే, దివ్యాంగులకు రూ.6,000 పింఛన్ ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్, ఏడాది దాటినా అమలు చేయకుండా మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్‌డబ్ల్యూపీడీ 2016 చట్టాన్ని అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని, దివ్యాంగులకు రిజర్వేషన్లను కూడా సరైన రీతిలో అమలు చేయటం లేదని ధ్వజమెత్తారు. దివ్యాంగులకు డబుల్ బెడ్రూం ఇండ్లు, సబ్సిడీ రుణాలు, పింఛన్ల పెంపు వంటి అంశాలపై మండలిలో చర్చించాలని, తెలంగాణ దివ్యాంగుల సమాఖ్య సంఘం ప్రతినిధులు ఎమ్మెల్సీ కవితకు వినతిపత్రం అందజేశారు. వారి వెంట శేరిలింగంపల్లి బీఆర్ఎస్ నేత చిర్ర రవీందర్‌యాదవ్ ఉన్నారు.



## న్యూయార్క్, టోక్యో తరహాలో

# హైదరాబాద్ అభివృద్ధి

తరువాయి భాగం

కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు చెప్పారు. ఎస్‌టీపీలు, ఫ్లైఓవర్లు, నాలాల అభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటున్నామని సీఎం తెలిపారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లో నిర్వహించిన రైజింగ్ వేడుకల్లో సీఎం మాట్లాడారు.

**40–50వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ...**

"ప్రజా పాలన కోసం ఏడాది క్రితం ప్రజలు తీర్పు ఇచ్చారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాం. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిధిని పెంచాం. మెట్రోను హైదరాబాద్‌కు తీసుకొచ్చింది కాంగ్రెస్సే. రాష్ట్ర ఆదాయంలో 60 శాతం హైదరాబాద్, రంగారెడ్డి నుంచే వస్తుంది. రీజినల్ రింగ్ రోడ్డు తెలంగాణకే మణిహారం. రూ.35 వేల కోట్లతో 360 కి.మీ రీజినల్ రింగ్ రోడ్డుకు ప్రయత్నిస్తున్నాం. ఇబ్రహీంపట్నంలో అంతర్జాతీయ పండ్ల మార్కెట్‌ను నిర్మించబోతున్నాం. ఓఆర్ఆర్‌కు అనుబంధంగా ముచ్చర్ల ప్రాంతంలో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తాం. 40 నుంచి 50 వేల ఎకరాల్లో అద్భుతంగా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తాం. టోక్యో, న్యూయార్క్‌తో పోటీ పడేలా నిర్మిస్తాం. రూ.లక్షన్నర కోట్లు ఖర్చు పెడితే హైదరాబాద్ అద్భుత నగరం అవుతుంది" అని సీఎం తెలిపారు.

**కిషన్ రెడ్డి ఏం తెచ్చారు?**

"గత సీఎం అబద్ధాలతో గడిపేశారు. పాతబస్తీని ఇస్తాంబుల్ చేశామన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి గత ప్రభుత్వం చేసిందేమీ లేదు. కాలుష్యం పెరిగి.. ఢిల్లీ, బెంగళూరు, ముంబయి, చెన్నై, కోల్‌కతా నగరాలు నివసించేందుకు వీలు లేకుండా మారాయి. 10 లక్షల లీటర్ల నీటిని నిల్వ చేసేలా వాటర్ హార్వెస్టింగ్ బావులను నిర్మిస్తున్నాం. మా ప్రభుత్వ హయాంలో స్థిరాస్తి వ్యాపారం 29 శాతం పెరిగింది. అక్రమ నిర్మాణాలను మాత్రమే హైడ్రా కూల్చుతోంది. మూసీ పునరుజ్జీవనం చేయకుండా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారు. చిత్తశుద్ధి ఉంటే మూసీ అభివృద్ధి పనులకు కిషన్ రెడ్డి.. కేంద్రం నుంచి నిధులు తీసుకురావాలి. తెలంగాణ, హైదరాబాద్‌కు కిషన్ రెడ్డి ఏం తెచ్చారు? మెట్రోకు రూ.35 వేల కోట్లు, రీజినల్ రింగ్ రోడ్డుకు రూ.35 వేల కోట్లు అవసరం అవుతాయి. ఈ రెండు ప్రాజెక్టులకు కేంద్రం నుంచి ఎన్ని నిధులు తెస్తారో కిషన్ రెడ్డి చెప్పాలి. గుజరాత్‌కు మోదీ నిధులు తీసుకెళ్తుంటే.. కిషన్ రెడ్డి చూస్తున్నారే తప్ప ఏం చేయడం లేదు. నిధులు తెస్తారో... గుజరాత్‌కు వలస వెళ్తారో కిషన్‌రెడ్డి చెప్పాలి. మూసీ పునరుజ్జీవానికి ఎందుకు అడ్డువస్తున్నాయో చెప్పాలి. అభివృద్ధి చేస్తే కాంగ్రెస్‌కు పేరొస్తుందని భారాస ఏడుస్తోంది" అని రేవంత్‌రెడ్డి విమర్శించారు.

**నగర అభివృద్ధిపై మంత్రివర్గ ఉపసంఘం..**

"హైదరాబాద్ అభివృద్ధిపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తున్నాం. మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ ఈ సబ్‌కమిటీలో సభ్యులుగా ఉంటారు. మాది ప్రజా ప్రభుత్వం.. ప్రతిపక్షాల సలహాలు స్వీకరిస్తాం. రాష్ట్రాభివృద్ధికి భారాస, భాజపా ఉపసంఘానికి ప్రతిపాదనలు, సూచనలు ఇవ్వాలి. మేధావులు కూడా రాష్ట్ర అభివృద్ధికి ప్రతిపాదనలు చేయాలి. సహేతుకంగా ఉంటే అమలు చేస్తాం. అంతేకానీ, ప్రభుత్వం ఏం చేసినా అడ్డుకుంటామంటే అంగీకరించం. తాత పేరో.. నాన్న పేరో చెప్పి ఈ కుర్చీలో కూర్చోలేదు. అభివృద్ధిని అడ్డుకునేవాళ్లను ఎలా ఆపాలో మాకు తెలుసు" అని సీఎం అన్నారు.

# హరీశ్‌రావుపై ఫోన్ ట్యాపింగ్ కేసు

తరువాయి భాగం

నమోదు చేశారు. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసు సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే..బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నేతల ఫోన్లు, అధికారుల ఫోన్లను ట్యాప్ చేశారని ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో ఇప్పటికే పలువురు కీలక అధికారులు అరెస్ట్ కాగా..నాటి ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు అమెరికాలో ఉన్న సంగతి తెలిసిందే.సోషల్ మీడియాలో పోస్టులపై తెలంగాణ పోలీసులు కూడా కేసులు నమోదు చేశారు. తాజాగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీశ్ రావుపై ఇదే కేసు నమోదవడం సంచలనంగా మారింది. హైదరాబాద్‌లోని పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదవడంపై హరీశ్ రావు స్పందించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్ష తప్పుడు కేసులు పెట్టినా సరే ప్రశ్నించడం వదలను అని హరీశ్ రావు స్పష్టం చేశారు.

పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదుపై మాజీ మంత్రి హరీశ్ రావు 'ఎక్స్' వేదికగా స్పందించారు. 'అడుగడుగునా రేవంత్ రెడ్డి చేస్తున్న అన్యాయాలను నిలదీస్తున్నందుకు.. నీ నిజ స్వరూపాన్ని బట్టబయలు చేస్తున్నందుకు.. ప్రజల పక్షాన నీమీద ప్రశ్నలు సంధిస్తున్నందుకు భరించలేక.. సహించలేక నామీద అక్రమ కేసులెన్నో బనాయిస్తున్నావు' అంటూ హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నీకు చేతనైంది ఒక్కటే.. తప్పు చేసి దబాయించడం, తప్పుడు కేసులు బనాయించడం' అంటూ మండిపడ్డారు.

తనపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం నమోదు చేసిన కేసుల చిట్టాను మాజీ మంత్రి హరీశ్ రావు బయటపెట్టారు. 'రుణమాఫీ విషయంలో దేవుళ్లను దగా చేశావని అన్నందుకు యాదగిరిగుట్ట పోలీస్‌స్టేషన్‌లో తప్పుడు కేసు పెట్టించావు. ఇచ్చిన హామీలను ఎగవేస్తున్న నిన్ను ఎగవేతల రేవంత్ రెడ్డి అని అన్నందుకు బేగంబజార్ పోలీస్‌స్టేషన్‌లో తప్పుడు కేసు పెట్టించావు. సోషల్ మీడియాలో ఎవరో పెట్టిన పోస్టుకు సైబర్ క్రైం పోలీసు స్టేషన్‌లో నా మీద సంబంధం లేని కేసు పెట్టించావు. పార్టీ కార్యక్రమంలో మాట్లాడితే కోడిగుడ్డుమీద ఈకలు పీకి.. తలాతోక లేని కేసొకటి మానకొండూరులో అక్రమ కేసు పెట్టించావు' అంటూ కేసుల వివరాలు వెల్లడించారు.

# "బిల్డ్ నౌ'

**భవనాలు, లే అవుట్ల అనుమతులకు**
**కొత్త సాఫ్ట్‌వేర్**
**దేశంలోనే అత్యాధునిక డ్రాయింగ్**
**స్క్రూటినీ వ్యవస్థ**
**విప్లవాత్మక మార్పులకు శ్రీకారం**
**ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు**

**వారధి, స్టేట్ బ్యూరో:**

భవనాలు, లే అవుట్ల అనుమతుల కోసం నూతన ఆన్‌లైన్ వ్యవస్థ 'బిల్డ్ నౌ' సిద్ధం చేసినట్లు రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. వివిధ వర్గాలకు శిక్షణ ఇచ్చి ఫిబ్రవరి 1 నుంచి బిల్డ్ నౌ సాఫ్ట్‌వేర్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు మంత్రి వెల్లడించారు. కొత్త విధానంలో డ్రాయింగ్ పరిశీలన, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీ ప్రక్రియ మరింత వేగం కానుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. భవనం, లే అవుట్ ప్లాన్‌ను ఆగ్మెంటెడ్ రియాల్టీతో త్రీడీ విధానంతో చూసే అవకాశం కూడా ఉంటుందని వివరించారు.

రాష్ట్రంలో భవనాలు, లేఅవుట్ల ఆమోదం కోసం నూతన ఏకీకృత ఆన్ లైన్ వ్యవస్థ రూపొందించినట్లు మంత్రి దుద్దిళ్ల తెలిపారు. లేఅవుట్లు, హైరైజ్ భవనాల డ్రాయింగ్ స్క్రుటినీలో జాప్యం తగ్గించేందుకు ఈ విధానం ఉపయోగపడుతుందని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుత అప్లికేషన్ లో దరఖాస్తు సమర్పణ, స్టేటస్ ట్రాకింగ్, ఫీజు చెల్లింపు కోసం అనేక ప్లాట్ ఫారమ్‌లను నేవిగేట్ చేయాల్సి వస్తోందని.. దానివల్ల గందరగోళం, జాప్యం జరుగుతోందని శ్రీధర్ బాబు చెప్పారు. వీటన్నింటికి పరిష్కారం చూపుతూ భవన నిర్మాణాలు, లేఅవుట్ అనమతులు, ఆక్యుపెన్సీ, టీడీఆర్ సర్టిఫికెట్లతో పాటు అనధికార నిర్మాణాలకు నోటీసులు జారీ వంటి సేవలు ఒకే చోట ఉండేలా నూతన అప్లికేషన్ సిద్ధం చేసినట్లు మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. కొత్త విధానంలో దేశంలోనే అత్యంత వేగంగా.. డ్రాయింగ్, హై రైజ్ భవనాల స్క్రూటినీ కొన్ని నిమిషాల్లోనే పూర్తవుతుందని చెప్పారు. భవన నిర్మాణాలు, లేఅవుట్లకు సంబంధించిన జీవోలు, సందేహాలు నివృత్తి చేసేందుకు ఏఐ ఆధారిత చాట్ సదుపాయం కూడా ఉంటుందన్నారు.

అగ్మెంటెడ్ రియాలిటీ తో కూడిన 3D విజువలైజేషన్ సౌకర్యం కూడా కొత్త అప్లికేషన్‌లో ఉంటుందని తెలిపారు. భవన నిర్మాణ నమూనాలను 3Dలో పరిశీలించవచ్చు ప్రణాళికను తనిఖీ చేసి ప్రతి వివరాలను దృశ్యరూపకంగా ధృవీకరించుకోవచ్చునని మంత్రి చెప్పారు. అప్లికేషన్లన్ లో పత్రాలన్నీ బ్లాక్‌చెయిన్ వో భద్రంగా ఉంటాయని తెలిపారు. నాన్ హై రైజ్ భవన నిర్మాణ ప్లాన్ ఆమోదించే సమయం 21 రోజుల నుండి 15 రోజులకు.. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీ సమయం 15 రోజుల నుండి 10 రోజులకు తగ్గుతుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. అధికారులు సైట్ నుండి నేరుగా ఫోటోలు, సెట్‌బ్యాక్, రోడ్డు వెడల్పు వంటి రియల్‌టైమ్ డేటాను అప్‌లోడ్ చేయడానికి వీలుంటుందన్నారు. ఏఐ డేటా కోపైలట్ రియల్ టైమ్ లో సిస్టమ్ పనితీరుపై వివరణాత్మక నివేదికలను అందిస్తుందన్నారు. కొత్త విధానంపై వివిధ వర్గాలకు శిక్షణ ఇచ్చి ఫిబ్రవరి 1 నుంచి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, డీటీసీపీ పరిధిలో ఏడాదిలో అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు మంత్రి వివరించారు.

## ఏడాదిలో 620 మంది

# రైతుల ఆత్మహత్య

**వారధి, స్టేట్ బ్యూరో:**

కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో రైతులు ఆత్మహత్యలు మళ్లీ పెరిగాయని, ఒక్క ఏడాదిలోనే 620 మంది రైతులు బలవన్మరణానికి పాల్పడ్డారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విధానాల ఫలితంగా మళ్లీ సమైక్య రాష్ట్రంనాటి పరిస్థితులు పునరావృతం అవుతున్నాయని విమర్శించారు. హైదరాబాద్ తెలంగాణభవన్‌లో మంగళవారం మాజీ ఎమ్మెల్యేలు దాసరి మనోహర్‌రెడ్డి, పుట్ట మధు, పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రైతు ఆత్మహత్యలు పెరుగుతున్నా ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదని, మరోవైపు ఏదో సాధించినట్టు సంబరాలు చేసుకుంటున్నదని ధ్వజమెత్తారు. రేవంత్‌రెడ్డి రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారని, ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన ఏ హామీనీ అమలుచేయడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. కేసీఆర్ హయాంలో రైతు ఏ కారణంతో చనిపోయినా రూ.5 లక్షల రైతు బీమా మొత్తం వచ్చేదని, ప్రస్తుతం ఆ రైతు బీమా కూడా రావడం లేదని మండిపడ్డారు. 'రైతు రుణమాఫీ సరిగా జరగలేదని, రైతు భరోసా ఇవ్వడమే లేదని, సాగునీటి సదుపాయాలు కుంటుపడ్డాయని మండిపడ్డారు. రైతు భరోసా ఇవ్వబోమని మంత్రులు రైతులను మానసికంగా సిద్ధం చేస్తున్నారని తెలిపారు. ఐదు లక్షల క్వింటాళ్ల సన్నవడ్లకు మాత్రమే రూ.25 కోట్ల బోనస్ ఇచ్చి చేతులు దులుపుకున్నదని విమర్శించారు.

# పరువు హత్య కేసులో కీలక మలుపు

**వారధి, స్టేట్ బ్యూరో:**

రంగారెడ్డి జిల్లాలో కానిస్టేబుల్ నాగమణి హత్యకేసులో నిందితుడ్ని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండుకు తరలించారు. ఆమె సోదరుడైన పరమేశ్‌ను నిందితుడిగా గుర్తించి అతని నుంచి హత్యకు వినియోగించిన కత్తి, ఓ కారును, ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. కులాంతర వివాహం సహా ఎకరం భూమి విషయంలోనే నాగమణిని హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడు పరమేశ్‌కు హైమావతి, నాగమణి ఇద్దరు సోదరీమణులు ఉన్నారు. హైమావతికి 2009లో వివాహం జరిగింది.నాగమణికి 2014లో పటేల్ గూడకి చెందిన ఓ వ్యక్తితో వివాహం జరిగింది. వివాహం సమయంలో నాగమణికి ఎకరం భూమిని కట్నంగా ఇచ్చారు. కానీ కుటుంబ కలహాలతో భర్త నుంచి దూరంగా వచ్చేసిన నాగమణి హయత్‌నగర్ హాస్టల్‌లో ఉండి చదువు పూర్తి చేసి 2020లో కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికైంది. మొదటి భర్త నుంచి ఆమెకు 2022లో విడాకులు లభించాయి. అయితే కొన్నేళ్లుగా రాయప్రోలు గ్రామానికి చెందిన శ్రీకాంత్ అనే వ్యక్తిని ప్రేమించింది. విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు ఆమెకు వారి కులానికి సంబంధించిన వ్యక్తితోనే వివాహంచేసేందుకు ప్రయత్నించారు. కానీ తన వ్యక్తిగత జీవితానికి అడ్డువస్తున్నారని తనకు ఇచ్చిన ఎకరం భూమిని సైతం నాగమణి తిరిగి పరమేశ్‌కు ఇచ్చేసింది. 15రోజుల క్రితం శ్రీకాంత్‌ను వివాహం చేసుకుని వనస్థలిపురంలో నివాసముండేది. కొద్ది రోజులుగా తిరిగి తన భూమి తనకు ఇవ్వమని పరమేశ్‌పై ఒత్తిడి తేవడం, సోదరి కులాంతర వివాహం నచ్చని పరమేశ్ ఆమెపై కక్ష పెంచుకుని ఈ ఘాతుకానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.గత నెల 30వ తేదీన భర్తతో కలిసి నాగమణి రాయప్రోలు గ్రామానికి రాగా హతమార్చడనికి ఇదే అదునుగా పరమేశ్ భావించాడు.

# ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగానికి రైట్ రైట్

**అనుమతులిచ్చిన అటవీ శాఖ**
**ఎన్‌హెచ్‌ఏఐ సాంకేతిక అనుమతి**
**రాగానే టెండర్లు**
**మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**

**వారధి, స్టేట్ బ్యూరో:**

హైదరాబాద్ ప్రాంతీయ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగానికి అటవీ అనుమతులు మంజూరు అయ్యాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. 72 హెక్టార్ల అటవీ భూముల్లో ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి కేంద్ర పర్యావరణ శాఖ అనుమతి ఇచ్చినట్లు మంత్రి వెల్లడించారు. నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియ (ఎన్‌హెచ్‌ఏఐ) సాంకేతిక అనుమతి రాగానే టెండర్ల ప్రక్రియ ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి ఇప్పటికే 90 శాతం మేర భూసేకరణ పూర్తి అయిందని మంత్రి తెలిపారు.

ప్రాంతీయ రింగు రోడ్డు రెండు భాగాలను ఒకేసారి నిర్మించడానికి అడుగులు పడుతున్నాయి. వేర్వేరుగా కాకుండా ఏకకాలంలో పనులు చేపట్టడమే ఉత్తమమని కేంద్రం చేసిన సూచనకు రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయ ఆమోదాన్ని తెలిపింది. ఉత్తర, దక్షిణ భాగాలు కలిపి 350.79 కిలోమీటర్ల మేర ఆర్ఆర్ఆర్‌ను నిర్మించనున్న విషయం తెలిసిందే. సంగారెడ్డి, నర్సాపూర్, తూప్రాన్, గజ్వేల్, జగదేవ్‌పూర్, భువనగిరి, చౌటుప్పల్ వరకు వేయనున్న 161.59 కిలోమీటర్ల ఉత్తర భాగానికి కేంద్రం నాలుగేళ్ల కిందటే జాతీయ రహదారి హోదా ఇచ్చింది.

# రేపటి నుంచి ఇందిరమ్మ ఇళ్ల పథకం

**వారధి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ 5న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శ్రీకారం చుట్టబోతున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలో మంగళవారం వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌తో కలిసి ఆయన విస్తృత పర్యటన చేశారు. ఈ సందర్భంగా రూ.3 కోట్ల 62 లక్షల విలువైన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో 4 లక్షల 50 వేల ఇళ్లను మంజూరు చేస్తున్నామని చెప్పారు. ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇళ్లను కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ఈ నెల 6వ తేదీ నుంచి గ్రామాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, లబ్ధిదారులను గుర్తించనున్నట్లు పేర్కొన్నారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుంపటిగా మార్చిందని మండిపడ్డారు. ప్రతి నెల రూ.6 వేల 500 వందల కోట్లు అసలు, వడ్డీ కలిపి చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.




## ఆటో బైక్ ఢీ ఇరువురికి గాయాలు

వారధి న్యూస్ _ఆత్మకూర్.,

ఆత్మకూరు మండల పరిధిలోని ఖానాపూర్ గేట్ దగ్గర మంగళవారం రాత్రి ఆటో, బైక్ ఢీకొని ఇద్దరికీ గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పిన్నించర్ల గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు ఆత్మకూరు నుండి అమరచింతవైపు బైక్ పై వెళుతుండగా, అమర చింత నుండి ఆత్మకూర్ కు వస్తున్న ఆటో ఖానాపూర్ గేటు దగ్గర ఢీకొన్నాయి, దీనితో పిన్నించర్ల గ్రామానికి చెందిన బైక్ నడుపుతున్న యువకులకి గాయాలయ్యాయి వారు ఆత్మకూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

- పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్.....
- ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ట్రాఫిక్ అడ్వైజరి...

వారధి న్యూస్ ,గోదావరిఖని :



పెద్దపల్లి లో గ్రూప్ 4 అభ్యర్థులకు నియామక పత్రాల అందచేత, పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాల నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా సామాన్య ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ సమస్య కలగకూడదని, ప్రజల సౌకర్యార్థం ముందస్తుగా ట్రాఫిక్ డైవర్షన్స్ గురించి పోలీస్ వారి సూచనలు ఇవ్వడం జరుగుతుంది. మంగళవారం అనగా ఈ రోజు ఉదయం నుండి ట్రాఫిక్ డైవర్షన్స్ ఏర్పాటు చేయడం జరుగుతుంది ప్రజలందరూ సహకరించగలరని విజ్ఞప్తి చేశారు.10 గంటల నుండి ముఖ్యమంత్రి పర్యటన వరకు ప్రజలు కింద తెలిపిన ఇతర ప్రత్యామ్నాయ రవాణా మార్గాలు చూసుకోవాలని పోలీస్ వారి సూచన.

**ట్రాఫిక్ డైవరషన్ లు..**

రామగుండం నుండి కరీంనగర్ వైపు వెళ్ళు అన్ని వాహనాలు ధర్మారం X రోడ్( బసంత్ నగర్) ద్వారా కుక్కలగూడూరు, రాజారాంపల్లి, ధర్మారం, చొప్పదండి ద్వారా కరీంనగర్ వైపు వెళ్ళాలి. మంథని వైపు నుండి కరీంనగర్ వైపు వెళ్ళు భారీ వాహనాలు అప్పన్నపేట, ధర్మారం ఎక్స్ రోడ్(బసంత్ నగర్) ద్వారా కుక్కలగూడూరు, రాజారాంపల్లి, ధర్మారం, చొప్పదండి ద్వారా కరీంనగర్ వైపు వెళ్ళాలి.

మంథని వైపు నుండి కరీంనగర్ వైపు వెళ్ళు 4 వీలర్లు అప్పన్నపేట నుండి ఎడమ వైపు తీసుకుని బొంపల్లి, దొంగతుర్తి, ధర్మారం, చొప్పదండి ద్వారా కరీంనగర్ వైపు వెళ్ళాలి. కరీంనగర్ నుండి రామగుండం, మంథనివైపు వెళ్ళు భారీ వాహనాలు ముగ్దుంపూర్ఎక్స్ రోడ్ నుండి కరీంనగర్లక్సెట్టిపేట రోడ్ ద్వారా చొప్పదండి, ధర్మారం, రాజారాంపల్లి వద్ద కుడి వైపు తీసుకుని కుక్కలగూడూర్, ధర్మారంఎక్స్ రోడ్ ద్వారా రాజీవ్ రహదారి (కరీంనగర్రామగుండం) కు చేరుకుని రామగుండం, మంథనివైపు వెళ్ళాలి. కరీంనగర్ నుండి పెద్దపల్లి, రామగుండం వైపు వచ్చే 4 వీలర్ లు సుల్తానాబాద్ మండలం నారాయణపూర్eax రోడ్ నుండి నారాయణపూర్, కోదురుపాక, నిమ్మనపల్లి, పెద్దపల్లి సాగర్ రోడ్ , జూనియర్ కాలేజ్ రోడ్( మూన్ గార్డెన్ రోడ్), అయ్యప్ప జంక్షన్ ద్వారా రామగుండం,మంథని వైపు వెళ్లవచ్చు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా కార్యక్రమాలు చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని, రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ హెచ్చరించారు. చట్టవ్యతిరేక, ప్రజా శాంతి కి, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. ఎలాంటి సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణం ఉండాలని అన్ని వర్గాల ప్రజలు శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా పోలీసులతో సహకరించాలని సిపి కోరారు.



## ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో:

నాగర్ కర్నూల్ జిల్లాలోని అమ్రాబాద్ నల్లమల్ల అటవీ ప్రాంతంలో వెలసిన శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి ఉత్సవాలు ఈ నెల 12 నుండి ఘనంగా నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు ఆహ్వానం పలుకుతూ సీఎం రేవంత్ రెడ్డికి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో మద్దిమడుగు దేవాలయ పాలకమండలి చైర్మన్ దేశవత్ రాములు నాయక్ సీఎం రేవంత్ రెడ్డికి శాలువా కప్పి ఆంజనేయస్వామి ప్రతిమను అందజేసి ఆహ్వానం పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా పాలకమండలి సభ్యులు ఆలయ ప్రధాన అర్చకులు వీరయ్యశాస్త్రి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాసచారి శత్రు నాయక్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఏడాది పాలనలో అద్భుత విజయాలు సాధించాం

- ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి తీరుతాం....
- అభివృద్ధి పనులకు సీఎంచే శంకుస్థాపన..
- పెద్దపల్లిలో సభను విజయవంతం చేయాలి...
- ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు...

వారధి న్యూస్ , గోదావరిఖని :



డిసెంబర్ 4న. బుధవారం యువశక్తి, యువవికాస విజయోత్సవ సభ సందర్భంగా పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని, పెద్దపెల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన పత్రిక మీడియా సమావేశంలో రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మీడియా సమావేశంలో మాట్లాడుతూ... బుధవారం పెద్దపల్లిలో యువ వికాస విజయోత్సవ సభ నిర్వహిస్తున్నామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క, వివిధ శాఖల మంత్రులు బహిరంగ సభలో పాల్గొననున్నారని మంత్రి తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపనలు చేయనున్నట్లు పేర్కొన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణంపై సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ప్రకటన చేస్తారని తెలిపారు. ప్రాజెక్టు సర్వే కోసం నిధులు కేటాయింపు చేస్తారని వివరించారు. పెద్దపల్లి ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు ప్రకటన కూడా చేయనున్నారని తెలిపారు. పెద్దపల్లి, సుల్తానాబాద్ బైపాస్ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన, జిల్లా కేంద్రంలో రూ. 5కోట్లతో స్వశక్తి మహిళా ప్రాంగణం భవన నిర్మాణానికి శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. రామగుండం నియోజకవర్గంలో రూ. 60 కోట్లతో ఆర్అండ్బీ రోడ్ల నిర్మాణ పనులకు, మంథనిలో ఆర్అండ్బీ పెండింగ్ రోడ్ల పూర్తికి శంకుస్థాపనలు చేస్తారన్నారు. రూ. 10 కోట్లతో అంతర్గాంలో, మంథని గంగపురిలో, పోతారం గ్రామంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ల నిర్మాణ పనులకు సీఎం శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లిలో బండ్లవాగు లిఫ్ట్ ఇరిగేషన్ పనుల పూర్తికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లాలోని పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని, రామగుండం మున్సిపాలిటీల పరిధిలో రూ. 51 కోట్లతో వివిధ అభివృద్ధి పనులను సీఎం ప్రారంభించనున్నట్లు వివరించారు. ఓదెల మండలం రూపునారాయణపేట వద్ద మానేరు నదిపై హైలెవల్ వంతెన నిర్మాణానికి రూ. 80 కోట్లతో చేపట్టే పనులకు శంకుస్థాపన చేస్తారని, కాల్వశ్రీరాంపూర్ నుంచి మొట్లపల్లి రూ. 25కోట్లతో, పీడబ్ల్యు రోడ్ నుంచి ఎల్లంపల్లి వరకు రూ. 7 కోట్లతో రోడ్ల నిర్మాణాలకు సీఎం శంకుస్థాపన చేస్తారన్నారు. రూ. 6కోట్లతో గర్రెపల్లి నుంచి ఎలిగేడు వరకు రహదారి విస్తరణ, రూ. 5కోట్లతో హుస్సేన్ మియా వాగుపై హైలెవల్ వంతెన నిర్మాణానికి, రూ. 12 కోట్లతో సుగ్లాంపల్లి నుంచి ధూళికట్ట వరకు రహదారి విస్తరణ పనులకు సీఎం శంకుస్థాపన చెస్తారని మంత్రి తెలిపారు. రామగుండంలో రూ. 60 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు, మంథనిలో బ్రిడ్జి, రోడ్ల నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేస్తారని మంత్రి పేర్కొన్నారు. మంథని ప్రభుత్వ ఆస్పత్రిని వంద పడకల ఆస్పత్రిగా అప్గ్రేడ్ చేస్తూ పనులకు శంకుస్థాపన చేస్తారని, గుంజపడుగులో 30 పడకల ఆస్పత్రి నిర్మాణం, పెద్దపల్లి 50 పడకల ఆస్పత్రిని 150 పడకల ఆస్పత్రిగా అప్గ్రేడ్ చేసే పనులను సీఎం ప్రారంభిస్తారని మంత్రి తెలిపారు. పెద్దపల్లి రూరల్, మహిళా, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లతో పాటు ఎలిగేడులో పోలీస్ స్టేషన్ ఏర్పాటు పై ప్రకటన చేస్తారని తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా గ్రంథాలయ భవన నిర్మాణానికి అన్ని హంగులతో పనులు నిర్వహించేలా శంకుస్థాపన చేయడంతోపాటు ఆర్అండ్బీ, పంచాయతీ రాజ్ రోడ్ల నిర్మాణాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారన్నారు. రూ. 23వేల కోట్ల రూపాయలతో రాష్ట్ర వ్యాప్తంగా 2లక్షల వరకు రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. జిల్లాలో 60,619 రైతులకు రుణమాఫీ జరిగిందన్నారు. సీఎం సభలో 500 మందికి సింగరేణి ఉద్యోగాల నియామకాలు, గ్రూప్ 4, ఇతర ఉద్యోగాలు దాదాపు 8500 మందికి ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు అందించనున్నట్లు మంత్రి తెలిపారు. సీఎం సభకు జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు, యువత, మహిళలు, అన్ని వర్గాల ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని మంత్రి శ్రీధర్ పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, కార్పోరేషన్ల చైర్మన్లు జనక్ ప్రసాద్, ప్రకాశ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప, మినుపాల ప్రకాశ్రావు, నాయకులు ఊట్ల వరప్రసాద్, బుషనవేని సురేశ్ గౌడ్, బండారి రామ్మూర్తి, నూగిళ్ల మల్లయ్య, మస్రత్, సర్వర్ పాషా, ముడుసు సాంబరెడ్డి, బొడ్డుపల్లి శ్రీనివాస్, భూతగడ్డ సంపత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




## దివ్యాంగులకు ఉన్న చట్టాలు, హక్కుల పై అవగాహన కల్పిస్తున్నాం..

- సివిల్ కోర్టు జడ్జి ,ప్రినిసిపాల్ సెక్రటరీ ప్రసాద్..
- దివ్యాంగులమని తక్కువ భావన ఉండకూడదు...

అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి...

వారధి న్యూస్ , జగిత్యాల ప్రతినిధి


దివ్యాంగులకు ఎన్ని చట్టాలు, హక్కులు ఉన్నాయనే అంశంపై అవగాహన కల్పిస్తున్నామని డి.ఎల్.ఎస్.ఏసి విల్ కోర్టు జడ్జి ,ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రసాద్ తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ సముదాయంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మహిళా,పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జగిత్యాల జిల్లా న్యాయ అధికార సేవ సంస్థ మరియు సీనియర్ సివిల్ జడ్జి ప్రసాద్ ముఖ్య అతిధిగా హాజరు కాగా, జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) గౌతమ్ రెడ్డి అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ జస్టిస్ భగవతి కమిటీ సూచనల మేరకు , దివ్యంగుల చట్టం 2016 ప్రకారం పి.డబ్ల్యు.డి పైన అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.మొదటగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ బి.నరేష్ వికలాంగుల సంక్షేమ శాఖ నుండి ఉన్న అన్ని స్కీమ్స్, సంక్షేమం గురించి విపులంగా మాట్లాడారు.వికలాంగుల శాఖ ద్వారా వివిధ దివ్యాంగులకు వారు అందించిన సేవల గురించి వివరించడం జరిగింది.దివ్యాంగ సభ్యులు లంకా దాసరి శ్రీనివాస్, అజీజ్, రమేష్ లు మాట్లాడుతూ కొత్త వారికి కూడా పథకాలు వర్తించేలాగా చూడాలని కోరారు.G.O 69 ప్రకారము పి.డబ్ల్యు.డి ఆక్ట్ స్టిక్ ఇంప్లిమెంటేషన్ జరగాలని కోరారు. ప్రతి శాఖలో దివ్యాంగులకి ఉపాధి కల్పించాలని, లూయిస్ బ్రెయిన్ స్టాచ్ పెట్టాలని కోరారు. 5 % రిజర్వేషన్ అమలు చేయాలని అన్నారు. ఉద్యోగ అవకాశం కల్పించమని సమాన గౌరవం ఉండాలని తెలిపారు. ఆసరా పెన్షన్ లో భర్త మరణిస్తే భార్యకి ఇచ్చి పెన్షన్ ఇస్తున్నట్లే దివ్యాంగులో భర్త కానీ భార్య కానీ చనిపోతే వారికి పెన్షన్ వర్తించేలాగా చేయాలని కోరారు. జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులమని తక్కువ భావన ఉండకూడదని,ఆలోచన లోపంలో ఉన్న వారు నిజమైన దివ్యాంగులు అని అన్నారు. దివ్యాంగులకు సహజ సిద్ధంగా పట్టుదల ఎక్కువ ఉంటుందని, ప్రతి విషయన్ని కూడా వారు క్షుణ్ణంగా పరిశీలించి తెలుసుకుంటారని అన్నారు.ఇ.జి.ఎస పనిలో దివ్యాంగులకి అనుకూలమైన పనులు ఇవ్వాలని సూచనలు ఇచ్చామని తెలిపారు.అలాగే సదరం క్యాంప్ లో అడిషనల్ కంప్యూటర్ ఆపరేటర్ ని ఏర్పాటు చేస్తామని జిల్లాలో 33 మంది గ్రూప్ వన్ పరీక్షలు రాస్తే వారికి గ్రౌండ్ ఫ్లోర్లో పరీక్ష రాసే విధంగా ఏర్పాటు చేశామని తెలిపారు., స్క్రైబ్ ని కూడా ఏర్పాటు చేశామని అన్నారు.అలాగే ప్రతి 3 నెలల్లో రివ్యూ మీటింగ్ కండక్ట్ చేసి వారి సమస్యలు తెలుసుకుంటామని అన్నారు. ప్రతి గవర్నమెంట్ కార్యాలయంలో రాంప్ ఏర్పాటు చేస్తామని ,ఎక్కడైనా లేనట్లైతే దృష్టికి తీసుకురావాలని సూచించారు.

అడిషనల్ డి.ఆర్.డి.ఓ మదన్ మోహన్ మాట్లాడుతూ డి ఆర్ డి ఏ శాఖ ద్వారా అందించినటువంటి కార్యక్రమాలు పెన్షన్ కి సంబంధించి, స్పౌస్ పెన్షన్స్ గురించి హెడ్ ఆఫీస్ కి పంపిస్తామని వారు చెప్పడం జరిగింది.200జాబ్ కార్డులు,దివ్యాంగులకి ఇవ్వడం జరిగిందని తెలిపారు. జిల్లా యువజన ,క్రీడ శాఖ అధికారి రవికుమార్ మాట్లాడుతూ దివ్యాంగులకు పట్టుదల ఎక్కువగా ఉంటుందని, పోటీలో పాల్గొన్న వారికి ప్రబుత్వం స్పోర్ట్స్ మెన్స్ స్పిరిట్ కలిపించిందని అని తెలిపారు.ఒలంపిక్స్ లో అంజలి అనే అమ్మాయికి కాంస్య పథకం రావడం హర్షినీయమని తెలిపారు.

## రెండు రోజుల్లో డేటా ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్**

వారధి న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:




రెండు రోజుల్లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియ పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, సీఎం కప్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక తదితర విషయాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన తో కలసి జిల్లాలోని ఆర్డీవోలు, తాసిల్దార్ లు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీలో రాష్ట్రస్థాయిలో వెనుకబడి ఉన్నామని అసహనం వ్యక్తం చేశారు. రానున్న రెండు రోజుల్లో 100 శాతం కుటుంబ సర్వే డేటా ఎంట్రీ పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. దానికి గాను డే అండ్ నైట్ షిఫ్ట్ ల లో డేటా ఎంట్రీ ప్రక్రియ చేపట్టాలని, అందరూ ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీలు నిరంతరంగా పర్యవేక్షిస్తూ పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులు ఎంపిక ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం చేపట్టాలని అధికారులను. అర్హులైన నిరుపేదల నుండి దరఖాస్తులను సేకరించాలన్నారు. ప్రతి దరఖాస్తుకు దరఖాస్తుదారుల యొక్క ఫోటో దరఖాస్తుదారుడు ప్రస్తుతం నివాసముంటున్న గృహం ఫోటో జతపరచాలన్నారు. డిసెంబర్ 4 వరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్లు. క్షేత్రస్థాయిలో పర్యటించి లబ్ధిదారులు దరఖాస్తులను పూర్తి చేయాలన్నారు. డిసెంబర్ 5న తాసిల్దార్ కార్యాలయం పంచాయతీ కార్యాలయంలో లబ్ధిదారుల జాబితాను నోటీసు బోర్డులో ప్రదర్శించాలన్నారు. డిసెంబర్ 6న లబ్ధిదారుల జాబితాలో ఏమైనా అభ్యంతరాలు వస్తే విచారణ చేపట్టి నివేదికలు సమర్పించాలన్నారు. డిసెంబర్ 7వ తేదీన లబ్ధిదారుల తుది జాబితాను తాసిల్దార్లు సిద్ధం చేయాలన్నారు. రాష్ట్ర క్రీడా శాఖ 36 క్రీడలలో సీఎం కప్ నిర్వహించడానికి షెడ్యూల్ విడుదల చేసిందని తెలిపారు. దీనిలో భాగంగా గ్రామ మరియు మండల స్థాయిలో అథ్లెటిక్, ఫుట్బాల్, వాలీబాల్, కోకో కబడ్డీ క్రీడలు నిర్వహించేందుకుగాను తగిన ప్రణాళికలుసిద్ధం చేయాలన్నారు. గ్రామ మండల జిల్లా స్థాయిలో క్రీడాకారులకు ఈ సీఎంకు పోటీల నిర్వహణపై విస్తృత స్థాయిలో ప్రచారం అవగాహన కల్పించాలని ఎంపీడీవోలు పంచాయతీ సెక్రటరీలను ఆదేశించారు. ప్రభుత్వం సీఎం కప్ క్రీడలలో పాల్గొనేందుకు గాను క్రీడాకారులు ఆన్లైన్లో నమోదు చేసుకునే అవకాశం కల్పించిందని కలెక్టర్ తెలిపారు.




## దివ్యాంగులు మనోధైర్యంతో ముందుకు సాగాలి

వారధిన్యూస్,మహబూబాబాద్ ప్రతినిధి:

మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం జాతీయ గ్రామీణ అభివృద్ధి సంస్థ, దివ్యాంగుల సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్ నాయక్ హాజరరై ప్రసంగించారు ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, స్థానికసంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పోదివ్యాంగులు వెల్ఫేర్ అధికారి ధనమ్మ, సిడిపిఓలు శిరీష, నిలోఫర్, ఎల్లమ్మ, ఉషారాణి, సులోచన తదితరులు పాల్గొన్నారు.

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com





## ప్రైవేట్ ఉపాధ్యాయులకు కనీస వేతన చట్టం అమలుకు కృషి...

- పట్ట భద్రుల సమస్యల పై పూర్తి అవగాహన ఉంది...
- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

వారధి న్యూస్ , జగిత్యాల ప్రతినిధి

రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు ఎం.బి.ఎస్ మినిమమ్ బేసిక్ శాలరీ కనీస వేతన చట్టం అమలుకు కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వెల్లడించారు.మంగళవారం జగిత్యాల జిల్లా లోని సారంగాపూర్, భీర్ పూర్ మండలాల్లో పలువురు పట్టభద్రులను కలసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు తెలుపాలని కొరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజారిటీ తో గెలిపిస్తే నిరుద్యోగ నిర్మూలనకు కృషి చేస్తానని. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రంధాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ప్రైవేట్ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు నగదు రహిత వైద్య సేవల అమలుతో పాటు, హెల్త్ కార్డులు జారీకి కృషి చేస్తానని అన్నారు.ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు స్కాలర్షిప్ బకాయిలు రాక ఇబ్బందులు ఎదురుకుంటున్నారని వారికీ పెండింగ్ బకాయిలు ప్రభుత్వం నుండి ఇప్పించెందుకు కృషి చేస్తానాని అన్నారు.కేజీబీవి లలో పని చేస్తున్న కాంట్రాక్టు టీచర్లకు తమకు ఉద్యోగ భద్రత లేదని, వారికి వాపోతున్నారని, వారికీ ఎం.టీ.ఎస్ అమలుతో పాటు టీచింగ్ నాన్ టీచింగ్ వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. విద్య రంగం నుండి వచ్చిన తనకు,ఉద్యోగ,ఉపాధ్యాయులపట్ట భద్రుల సమస్యల పై పూర్తిగా అవగాహనా ఉందని,వారి సమస్యల పరిష్కారం కోసం చిత్త శుద్ధి తో పని చేస్తాన ని హామీ ఇచ్చారు.రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మొదటి ప్రధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని వేడుకొన్నారు.ఓటు నమోదు కు డిసెంబర్ 09వరకు ఎన్నికల కమీషన్ అవకాశం కల్పించిందని ప్రతి ఒక్క పట్ట బద్రుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# గత పాలకుల నిర్లక్ష్యంతో చీకట్లు నిండిన రామగుండం

- స్వశక్తి మహిళా సంఘాల ద్వారా సౌర విద్యుత్ ప్లాంట్ లను ఏర్పాటు....
- ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్...

వారధిన్యూస్,గోదావరిఖని :



గత పాలకుల నిర్లక్ష్యంతో చీకట్లు నిండిన రామగుండం నగరంలో కొత్త విద్యుత్ ప్రాజెక్ట్ లతో వెలుగులు నింపే ప్రయత్నం చేస్తున్నామని, రామగుండం శాసన సభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలన పూర్తి కావస్తున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యం లో కార్యాలయ ఆవరణలో మంగళ వారం అర్బన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా నిర్వహించిన కార్యక్రమాలకు ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ... బొందల గడ్డగా మారిన రామగుండం నగరానికి పునర్వైభవం తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. త్వరలో ప్రారంభం కానున్న 3 X 800 మెగా వాట్ల విద్యుత్ ప్రాజెక్ట్ తో పాటు స్వశక్తి మహిళా సంఘాల ద్వారా సౌర విద్యుత్ ప్లాంట్ లను కూడా ఏర్పాటు చేయించనున్నట్లు తెలిపారు. సుమారు 30 వేల కోట్లతో కొత్త విద్యుత్ ప్రాజెక్ట్ లు ఏర్పాటు చేయించి 40 వేల మందికి స్థానికంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలను పెంపొందించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. పాడు పడిన క్వార్టర్ లను తొలగించి షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్మించి, తక్కువ అద్దెతో చిరువ్యాపారులకు ఇప్పించే ప్రయత్నం చేస్తుంటే గిట్టని వారు రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు. రోడ్ల విస్తరణలో ఏ ఒక్క పేద వాడికి నష్టం జరగదని అన్నారు. రామగుండం లోని స్వశక్తి మహిళలను బడా వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దడానికి బ్యాంకర్ల సహకారంతో, సబ్సిడీ రుణాలు మంజూరు చేయిస్తున్నట్లు తెలిపారు.స్వశక్తి మహిళలకు ప్రమాద బీమా , ఋణ భీమా కల్పిస్తున్నట్లు తెలిపారు. ఏడాది పాలనలో తమ ప్రభుత్వం హామీ ఇచ్చిన గృహ జ్యోతి , మహా లక్ష్మీ వంటి ఆరు గ్యారంటీలతో పాటు ఋణ మాఫీ , సన్న వరికి బోనస్, , 835 కోట్ల సి ఎం రిలీఫ్ ఫండ్ ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలు , అభివృద్ధి పనులు అమలు చేస్తున్నదని అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న బహిరంగ సభకు భారీ ఎత్తున తరలివచ్చి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలపాలని అన్నారు. రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ మాట్లాడుతూ... రామగుండం నగరంలో ఈ ఒక్క ఏడాది లోనే మును పెన్నడూ లేనంత అభివృద్ధి జరిగిందని అన్నారు. శాసన సభ్యుడిగా ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ ఎన్నికైన వెంటనే సుమారు రూ 250 కోట్ల రూపాయల నిధులు ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించడంతో నగరంలో అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయని అన్నారు. ఎమ్మెల్యే చొరవతో నర్సింగ్ కళాశాల ప్రారంభం అయిందని అన్నారు. ఏడాది పాలన పూర్తయిన సంధర్భంగా బుధవారం పెద్దపల్లిలో నిర్వహించే ముఖ్యమంత్రి సభకు భారీ ఎత్తున తరలివచ్చి శుభాకాంక్షలు తెలపాలని కోరారు.

ఈ సందర్భంగా స్వశక్తి సంఘాలకు స్త్రీ నిధి ద్వారా మంజూరైన ఒక కోటి రూపాయలు , బ్యాంక్ లింకేజ్ ద్వారా రూ 4 .10 కోట్ల రూపాయల విలువైన చెక్కులను ను ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్దిదారులకు పంపిణీ చేశారు. మహిళా సమాఖ్యలకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకోవడానికి 45 టాబ్ లను అందజేశారు. పద్నాలుగు మంది ఉత్తమ పారిశుద్ధ్య కార్మికులకు శాలువా కప్పి జ్ఞాపిక ప్రదానం చేశారు. పారిశుద్ధ్య సిబ్బందికి వ్యక్తిగత రక్షణ కిట్ లను పంపిణీ చేశారు. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న అన్ని పట్టణ ఆరోగ్య కేంద్రాలు ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు , బస్తీ దవాఖాన ల వైద్యులు , సిబ్బంది ఆద్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించి ఉచిత వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ముగ్గుల పోటీలలో భాగంగా మహిళలు వేసిన రంగ వల్లులు అలరించాయి. తెలంగాణ సాంస్కృతిక సారధి కళా బృందాల ఆద్వర్యంలో నిర్వహించిన ఆటా పాట ఆకట్టుకుంది. మెప్మా స్వశక్తి మహిళలు సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పలువురు స్వశక్తి మహిళలు వివిధ స్టాల్లలో తాము తయారు చేసిన తినుబండారాలు , తయారు చేసిన వస్తువులతో ప్రదర్శన నిర్వహించారు. ఎమ్మెల్యే , మేయర్ అన్ని స్టాల్ లను సందర్శించి వారిని అభినందించారు. కార్యక్రమానికి హాజరైన వారందరికీ నగర పాలక సంస్థ భోజన వసతి కల్పించింది . ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కార్పొరేటర్లు మహంకాళి స్వామి , బొంతల రాజేష్ , కొలిపాక సుజాత , బాల రాజ్ కుమార్ నాయకులు పాతపెల్లి ఎల్లయ్య , పొన్నం లక్ష్మణ్ , గణముక్కుల తిరుపతి , మెప్మా డిస్ట్రిక్ట్ మిషన్ కో ఆర్డినేటర్ సతీష్ బాబు , స్త్రీ నిధి రీజనల్ మేనేజర్ దుర్గా ప్రసాద్ , మేనేజర్ రాజారావు నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ రాజలింగు , ఎగ్జామినర్ సంతోష్ కుమార్ , ఎస్ ఇ శివానంద్ , డి ఇ లు హన్మంతు నాయక్ , జమీల్ , ఎ ఇ మీర్ , సీనియర్ అసిస్టెంట్ పబ్బాల శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ లు నాగ భూషణం , సునీల్ రాథోడ్ , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , మెప్మా టి ఎం సి ఊర్మిళ , సి ఓ లు , ఆర్ పి లు , మహిళా సమాఖ్యలు , స్వశక్తి మహిళా సంఘాల ప్రతినిధులు , నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎస్.జి.ఎఫ్ ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

వారధి న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మంగళవారం టేకులపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎంఈఓ జగన్నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. టేకులపల్లి హై స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాసరావు గౌరవ అతిధిగా పాల్గొన్నారు. ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్స్ ఫెలోషిప్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు లోగాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాసిం, ఉమెన్స్ గిల్డ్ జిల్లా కోఆర్డినేటర్ లు జ్యోతిరాణి,నసీం పాషాలు పాల్గొని దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించిన సందర్భంగా వారికి ఎస్.జి.యఫ్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. ప్రత్యేక అవసరాల పిల్లల భవిత కేంద్రం ఉపాధ్యాయులు నీరజా షారోన్, రవీందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వారి పనితీరుకు గుర్తింపు గా ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో వారికి ఘనంగా సన్మానం నిర్వహించడం జరిగింది. టేకులపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్.ఎం. వెంకయ్య, నరేష్, లక్ష్మణ్, భాస్కర్,ఇస్తేర్ రాణి, పద్మ పాల్గొన్నారు.

## ఈ నెల 8న మానుకోట మార్కెట్ చైర్మన్ గా ఇస్లావత్ సుధాకర్ ప్రమాణ స్వీకారం...!

వారధిన్యూస్,మహబూబాబాద్ ప్రతినిధి:



ఈ నెల 8వ తేది ఆదివారం రోజున మహబూబాబాద్ మార్కెట్ చైర్మన్ గా ఇస్లావత్ సుధాకర్ నాయక్ ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఉంటుందని కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్ తెలిపారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి. రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.పంచాయతి శాఖ మంత్రి సీతక్క. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్.మహబుబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ లు హాజరు అవుతారని కావున మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు. కురవి.డోర్నకల్.సీరోలు మండలాల కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు.. గ్రామ పార్టీ నాయకులు. అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రమాణ స్వీకార కార్యక్రమంను విజయవంతం చేయవలసిందిగా అంబటి వీరభద్రం గౌడ్ కోరారు ..





## బంగారు వ్యాపారి హత్య కేసును ఛేదించిన వనపర్తి పోలీసులు

వారధి న్యూస్, వనపర్తి :

వ్యాపారంలో నష్టపోయిన రాజస్థాన్‌కు చెందిన దీపక్ మాలి అనే వ్యక్తి తన అప్పుల నుంచి బయటపడేందుకు బంగారు వ్యాపారి శేషును హత్య చేసి నగదు, ఆభరణాలు దోచుకున్నాడు. పథకం ప్రకారం, తన సహచరులతో కలిసి ఈ దారుణానికి పాల్పడ్డాడు. ఈ కేసును ఛేదించిన వనపర్తి పోలీసులు నిందితులైన దీపక్, రమేష్, జగదీశ్, ముఖేష్‌లను అరెస్టు చేసి రూ.70 లక్షల విలువైన నగదు, బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో జిల్లాలోని వివిధ పోలీస్ విభాగాల సమన్వయంతో నిందితులను పట్టుకున్నట్టు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. కేసు ఛేదనలో ప్రతిభ చూపిన పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ క్యాష్ రివార్డులతో అభినందనలు తెలియజేశారు.

## బాధితునికి సిఎం సహాయనిధి చెక్కును అందచేసిన ఎం ఐ ఎం మండల అధ్యక్షుడు ఎం.డి ఆఫ్రోజ్

వారధి న్యూస్, పెబ్బేరు:



మున్సిపాలిటీకి చెందిన మొహమ్మద్ జుబైర్ సిఎం సహయ నిధి రూ .18000 రూపాయల చెక్కును బాధితునికి చెక్కును ఎంఐఎం పార్టీ పెబ్బేరు మండల అధ్యక్షుడు ఎం.డి ఆఫ్రోజ్ అందజేశారు. సందర్భంగా లబ్ధిదారులు అసదుద్దీన్ ఓవైసీ ని అక్బరుద్దీన్ ఓవైసీ, ఎం ఎల్ సి కి కృతజ్ఞతలు తెలిపారు, కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ మండలఉపాధ్యక్షుడు జకీర్, నాయకులు సలాం, ఇర్ఫాన్, మసూమ్, మీడియా ఇంచార్జ్ సమీర్,తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు సన్మానం

- -సమీకృత గురుకుల పాఠశాల మంజూరు చేసినందుకు హర్షం
- -సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి

వారధిన్యూస్,మహబూబాబాద్ ప్రతినిధి:

సమీకృత రెసిడెన్షియల్ పాఠశాల కొరవి మండలానికి కేటాయించడం పట్ల సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండో విడతలో డోర్నకల్ నియోజకవర్గానికి కేటాయించిన సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలను అయ్యగారి పెల్లి శివారులో మంజూరీ చేయించి స్థల పరిశీలనకు వచ్చిన ఎమ్మెల్యే రామచంద్రనాయక్ గారిని శాలువాతో సిపిఐ నాయకత్వం ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో అన్ని మండలాలకు అందుబాటులో ఉండి, నేషనల్ హైవే, ఉన్నందున విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉంటుందని ఆలోచనతో ఎమ్మెల్యే గారు ప్రత్యేకమైన దృష్టి పెట్టి ప్రతిష్టాత్మకమైన విద్యాసంస్థను తీసుకురావడం నిజంగా అభినందనీయం అని కొనియాడారు.నామినేటెడ్ పదవులలో, సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో మిత్రపక్షమైన సిపిఐ కి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న బుర్ర సమ్మయ్య తురక రమేష్ అబ్దుల్ రషీద్ పాల్గొన్నారు





## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

- కిలో గంజాయి,బైక్, సెల్ ఫోన్ స్వాధీనం..

వారధి న్యూస్ , జగిత్యాల ప్రతినిధి

జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలం లచ్చక్కపేట గ్రామానికి చెందిన విలసాగరపు అదిత్యా నందు అనే వ్యక్తి గంజాయి విక్రయిస్తున్న కేసులో నిందితుడు.పక్కా సమాచారం మేరకు మంగళవారం అదిత్యా నంద్ ని అదుపులోకి తీసుకుని నిందితుడి వద్ద నుండి కిలో గంజాయి,బైక్,సెల్ ఫోన్ ను స్వాదీనం చేసుకున్నట్టు జగిత్యాల డి.ఎస్.పి రఘు చందర్ తెలిపారు.అనంతరం తదనంతరం నిందితుడిని కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించారు.ఇదే కేసులో మరో ముగ్గురు వ్యక్తులు నగునూర్ గ్రామానికి చెందిన బొడ్డుపెల్లి రితిక్,ఇంద్రవెల్లి కి చెందిన నగేష్, హస్నాబాద్ కు చెందిన గణేష్ లు పరారీలో ఉన్నారని ఆయన తెలిపారు.జిల్లా ఎస్.పి అశోక్ కుమార్ ఆదేశానుసారం గంజాయి, డ్రగ్ రహిత జిల్లాగా చేసే కార్యక్రమంలో భాగంగా,తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన, వారి నడవడిక పైన ప్రత్యేక శ్రద్ధ చూపాలని డి.ఎస్.పి సూచించారు.అదేవిధంగా గ్రామాలలో యువత, ఎవరైనా గంజాయిని సేవించినట్లయితే అట్టి విషయాన్ని పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని కోరారు. కేసు విషయంలో జగిత్యాల రూరల్ సీఐ కృష్ణ రెడ్డి, రూరల్ ఎస్.ఐ సదాకర్, కానిస్టేబుల్స్ శ్రీను, గంగాధర్,మోహన్ లను డి.ఎస్.పి రఘు చందర్ అభినందించారు.



## జూలూరుపాడులో మంత్రి పొంగులేటి విస్తృత పర్యటన

వారధి న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:

ఉమ్మడి ఖమ్మం జిల్లా జూలూరుపాడు మండలంలో మంగళవారం రాష్ట్ర రెవెన్యూ గృహ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విస్తృతంగా పర్యటించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. మండల పరిధిలో రూ.3.60 కోట్ల అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ తో కలిసి శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా జూలూరుపాడు మండలం పడమట నర్సాపురంలోని గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ లో భోజనం వసతి ప్రాంతాన్ని పరిశీలించి మంత్రి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ పాల్గొన్నారు.



## నల్లమల్ల పర్యాటకానికి నిధుల కేటాయింపు పట్ల మంత్రి జూపల్లి ని సన్మానించిన ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ శుభాకాంక్షలు

వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:

అచ్చంపేట నల్లమల్ల ప్రాంతాన్ని టూరిజం పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి మార్చడానికి 25 కోట్ల నిధులను మంజూరు చేసినందుకు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుని అచ్చం పేట ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ మంగళవారం హైదరాబాదులో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో కప్పి ధన్యవాదాలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం లో అచ్చం పేట నల్లమల ప్రాంతాన్ని పర్యటన ప్రాంతంగా మారుస్తున్నందుకు సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి జూపల్లి కృష్ణారావు లు ప్రత్యేక శ్రద్ధ కనపరిచినందుకు చాలా గర్వంగా ఉందన్నారు. ఆంజనేయస్వామి ఉత్సవాలకు మంత్రికి ఆహ్వానం అందించిన ఎమ్మెల్యే మద్దిమడుగు దేవాలయ పాలక మండలి చైర్మన్ అమ్రాబాద్ నల్లమల ప్రాంతంలో వెలిసిన శ్రీ మద్దిమడుగు పబ్బతి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 10 నుండి ఘనంగా నిర్వహించనున్నారు ఈ వేడుకలకు మంత్రి జూపల్లి కృష్ణారావును ఆహ్వానించేందుకుగాను ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తో కలిసి మద్దిమడుగు పాలకమండలి చైర్మన్ దేశవత్ రాముల నాయక్ దేవాలయ అర్చకులు హైదరాబాద్ మంత్రి స్వగృహం లో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.



## జిల్లాలో డిజాస్టర్ మేనేజ్మెంట్ బృందం పర్యటన

వారధి న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం ప్రతి-నిధి:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మంగళవారం డిజాస్టర్ మేనేజ్మెంట్ కేంద్ర రాష్ట్ర బృందం సభ్యులు పర్యటించారు. మొదట జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆ తర్వాత అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ ఈ సీజన్ లో వర్షాలు వరదల వల్ల జిల్లాలో సంభవించిన నష్టాలను అధికారులు చేపట్టిన సహాయక చర్యలను బృందం సభ్యులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. భారీ వర్షాలు నేపథ్యంలో ఏడు ముంపు ప్రభావిత మండలాల్లో పంట నష్టంతో పాటు దెబ్బతిన్న రోడ్లు విద్యుత్ వ్యవస్థ వంటివి ప్రాంతాల వారీగా వివరించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా జిల్లా యంత్రాంగం చేపట్టిన సహాయక చర్యలను తెలిపారు. అదేవిధంగా వరద ముంపు ప్రాంతాల ప్రజలకు శాఖల వారీగా అప్రమత్తమై చేపట్టిన తక్షణ చర్యలు గోదావరి వరదలు లోతట్టు ప్రాంతాల ప్రజలను తరలించిన విధానాలను జిల్లా అదనపు కలెక్టర్ డిజాస్టర్ మేనేజ్మెంట్ బృందం సభ్యులకు తెలిపారు. వరదల సమయంలో సహాయక చర్యలను చేపట్టేందుకు వినియోగించిన భారీ డ్రోన్లు పుట్టీలు పడవలు ఇతర పరికరాల గురించి తెలిపారు. పలుమార్లు గోదావరి పెరిగినప్పుడు భద్రాచలం పట్టణ వాసులకు చేపట్టిన తక్షణ చర్యలు వరదలు తగ్గిన తర్వాత నిర్వహించిన పారిశుద్ధ్య పనులు పోలీసులు వైద్య శాఖ తోడ్పాటు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు అందించిన మార్గదర్శకాలను అదనపు కలెక్టర్ వివరించారు. వరదల వలన వివిధ శాఖల ఆధ్వర్యంలో జరిగిన నష్టాల అంచనాలను బృందం సభ్యులకు జిల్లా అధికార యంత్రాంగం వివరించింది. అనంతరం కేంద్ర బృందం సభ్యులు జిల్లాలోని వరద ముంపు గురైన మణుగూరు, అశ్వాపురం, బూర్గంపాడు మండలాలలోని పలు ప్రాంతాలను క్షేత్ర స్థాయిలోకి వెళ్లి పరిశీలించారు. జిల్లాకు వచ్చిన డిజాస్టర్ మేనేజ్మెంట్ అధికారుల బృందంలో ప్రవీణ్ శ్రీనివాస చారి ఐశ్వర్య రవి పాల్ అధికలాం సాయిబాబా ప్రదీప్ కుమార్ వరుణ్ మోతిలాల్ శ్రీనివాస్ ఉన్నారు.

# నోరు జాగ్రత్త..

- ముని్సపల్ చైర్ పర్సన్ కు హెచ్చరిక
- కాంగ్రెస్ ను విమర్శిస్తే పుట్టగతులు ఉండవు
- ప్రజలకు మేలైన పాలన అందిస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానిదే
- విలేకరుల సమావేశంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న కాంగ్రెస్ కౌన్సిలర్లు

వారధి న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:

కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి కాంగ్రెస్ ప్రభుత్వంపై అడ్డగోలుగా నోరు పారేసుకుంటే సహించబోమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న తో పాటు పలువురు కౌన్సిలర్లు తీవ్రస్థాయిలో హెచ్చరించారు. మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పెట్టిన భిక్షతో మున్సిపల్ చైర్ పర్సన్ పదవిని అనుభవిస్తూ కాంగ్రెస్ పాలనను విమర్శించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. చైర్ పర్సన్ హోదాలో ఉండి అభివృద్ధికి పాటుపడాల్సింది పోయి అవినీతికి పాల్పడుతూ నీతి రాజకీయాలు మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. మున్సిపాలిటీ సొమ్మును చైర్పర్సన్ దారుణంగా దోచుకుందని విమర్శించారు.



కోళ్ల వేస్టేజ్ టెండర్ విషయంలో భారీగా అవినీతి జరిగిందని ఇందులో ప్రధాన పాత్ర మున్సిపల్ చైర్పర్సన్ దేనని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధిలో వెనుకబడిందన్నారు. పాత కొత్తగూడెంలో డబుల్ బెడ్ రూమ్ పథకం పూర్తిగా పడకేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పది సంవత్సరాల పదవిలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ పథకాన్ని పూర్తి చేయలేక పోయిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంకు వచ్చిన తర్వాత దశనివారీగా ఇచ్చిన హామీలను అమలు చేస్తుంటే ఇటు చైర్ పర్సన్ తో పాటు అటు గులాబీ నాయకులు విమర్శలు చేయడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే గులాబీ దళం విమర్శల బాట పట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల రైతులకు మేలు జరుగుతుందన్నారు. ముఖ్యంగా రుణమాఫీ చేయడం వల్ల ప్రతి రైతు ఆనందంతో ఉన్నారని పేర్కొన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన పాలనను అందిస్తున్న దిగ్గజ కాంగ్రెస్ మంత్రులను విమర్శిస్తే ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు.



## మానసిక వికలాంగులకు మనోధైర్యం కల్పించాలి

వారధి న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:

మానసిక వికలాంగులకు సామాజిక సేవకులు కాస్త సమయం వెచ్చించి మనోధైర్యం కల్పించాల్సిన అవసరం ఉందని జమాతే ఇస్లామి హింద్ అబ్దుల్ బాసిత్ అన్నారు. అంతర్జాతీయ మానసిక వికలాంగుల దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక శ్రీనగర్ పంచాయతీ సాయినగర్ బస్తీ లో ఉన్న మానసిక వికలాంగుల పాఠశాలను సందర్శించి వారికి ఆటవస్తువులను బిస్కెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని అవయవాలు సక్రమంగా ఉన్న మనం, మన పిల్లలు చాలా అదృష్టవంతులని అలాంటి వరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అలాగే మన చుట్టూ ఉన్న మానసిక వికలాంగుల సంక్షేమం కోసం కృషి చేయాలని కోరారు. అప్పుడప్పుడు మన పిల్లలతో ఇలాంటి పాఠశాలను సందర్శించి వారిని మనోధైర్యం కల్పించడానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎంతో ఓపికగా సేవ చేస్తున్న నిర్వాహకులు గౌతమిని అభినందించారు. మనసున్న మారాజులు ఈ పాఠశాలకు తమవంతు సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు అబ్దుల్ రహీం, లాయఖలి భక్ష్, జావిద్, రియాజ్ పాఠశాల నిర్వాహకులు గౌతమి, సల్మా పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## నేడే పెద్దపల్లి జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

**సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష, పోలీస్ అధికారులు....**

వారధి న్యూస్ ,గోదావరిఖని :

తెలంగాణలో ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించే యువశక్తి సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై,దాదాపు 9000 మందికి ఉద్యోగ నియామక పత్రాలను అందచేస్తారని రాష్ట్ర పరిశ్రమలు,ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో రేపు తలపెట్టిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,సభా ఏర్పాట్లపై ఆదివారం సాయంత్రం సచివాలయంలో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, హోమ్ శాఖ ముఖ్య కార్యదర్శి రవి గుప్త, ప్రభుత్వ ముఖ్య కార్యద ర్శులు శ్రీధర్, సందీప్ సుల్తానియా, క్రిస్టినా చోంగ్తు, ఫైర్ సర్వీసుల డిజి నాగిరెడ్డి, అడిషనల్ డిజి మహేష్ భగవత్, సిఎంఒ అధికారి వేముల శ్రీనివాసులతో పాటు...సమాచార శాఖ ప్రత్యేక కమీషనర్ హరీష్, విద్యా శాఖ డైరెక్టర్ వెంకట నర్సింహా రెడ్డి, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ తదితరులు ఈ సమావేశా నికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో యువతకై ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఈ సభలో ఇటీవల గ్రూప్ ర్ 4 లో ఎంపికైన 8143 మందికి, 442 సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, సింగరేణిలో ఉద్యోగాలు పొందిన వారికి రాష్ట్ర ముఖ్యమంత్రి నియామక పత్రాలను అందచేస్తారని వివరించారు. ఈ సభలోనే స్కిల్ యూనివర్సిటీలో బాగస్వామ్యమ య్యే 7 ఏజెన్సీలతో ఒప్పంద పత్రాలను సంతకం చేయడం జరుగుతుందని, డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ప్రారంభోత్సవం, సి.ఎం కప్ ప్రారంభంలతో పాటు వందలాది కోట్ల రూపాయల విలువైన అనేక కార్యక్రమాలను ముఖ్య మంత్రి ప్రారంభిస్తారని వెల్లడించారు. వివిధ రంగాల్లో ఉన్న ఉద్యోగ అవకాశాలను తెలియచేసే దాదాపు 40 స్టాళ్లను ఈ సభా వేదిక వద్ద ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఇప్పటికే, వరంగల్, మహబూబ్ నగర్ లో మాదిరిగానే పెద్దపల్లి సభకు విస్తృత ఏర్పాట్లను చేయాలని అధికారులను మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు.

## రోజుకు 2.5 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి రవాణా చేయాలి



వారధి న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:

పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ను దృష్టిలో ఉంచుకుని సింగరేణితో ఒప్పందం ఉన్న థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సరిపడా బొగ్గును సరఫరా చేసేందుకు వీలుగా రోజుకు 2.5 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి రవాణా చేయాలని ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ ఆదేశించారు. బొగ్గు ఉత్పత్తి సాధనకు వీలుగా రోజుకు 16 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ను తొలగించాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలి ఉన్న 120 రోజుల్లో ప్రతీ నిమిషం విలువైనదని ఉత్పత్తి లక్ష్య సాధనకు అన్ని ఏరియాలు సమష్టిగా కృషి చేయాలన్నారు. మంగళవారం అన్ని ఏరియాల జీఎంలతో ఉత్పత్తిపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. గనులలో ప్రతీ నిమిషం ఉత్పత్తికి కీలకమైనదని ఆలస్యంగా ఉత్పత్తి కార్యకలాపాలు జరగకుండా ప్రతీ గని మేనేజర్, ప్రాజెక్టు అధికారి చొరవ తీసుకోవాలన్నారు. ఉదయం 7 గంటల వరకు అందరు అధికారులు గనుల వద్దకు చేరుకుని కార్మికులకు దిశా నిర్దేశం చేయాలని స్పష్టం చేశారు. ప్రతీ ఒక్కరూ విధిగా 8 గంటల పాటు పనిచేసేలా చూడాలని క్రమశిక్షణ పాటించకపోతే కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కంపెనీ యంత్రాల పనితీరును మెరుగుపరచాలని కనీసం 18 గంటలు వినియోగించేలా చూడాలన్నారు. అదే సమయంలో ఉత్పత్తి సాధనలో నాణ్యతకు రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. నాణ్యమైన బొగ్గును సరఫరా చేయడం ద్వారా సింగరేణి వినియోగదారులను కాపాడుకోగలమని పోటీ మార్కెట్లో నిలదొక్కుకోగలమన్నారు. స్వీయ రక్షణకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని తద్వారా ప్రమాదాలను నివారించవచ్చన్నారు. నూతన ప్రాజెక్టులైన కొత్తగూడెంలోని వీకే ఓసీ, ఇల్లందులోని రోంపేడు ఓసీలో వచ్చే మూడు నెలల్లో ఉత్పత్తి ప్రారంభమయ్యేలా చూడాలన్నారు. అదే సమయంలో ఒడిశా నైనీ బ్లాక్లో చెట్ల గణన కొంత పూర్తయిన నేపథ్యంలో బొగ్గు ఉత్పత్తితో ముడిపడిన ఇతర కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు, వేంకటేశ్వరరెడ్డి, జీఎం(కోఆర్డినేషన్) ఎస్డి.ఎం.సుభానీ, జీఎం(మార్కెటింగ్) డి.రవిప్రసాద్, కార్పోరేట్ జీఎంలు, ఏరియా జీఎంలు పాల్గొన్నారు.





## థాయిలాండ్ లో తప్పిపోయిన ఇద్దరు తెలంగాణ వాసులు

**ఆచూకీ కోసం వారి భార్యల వినతి**

వారధి న్యూస్ , జగిత్యాల ప్రతినిధి

ఒక ఏజెంటుకు రూ.2 లక్షల చొప్పున చెల్లించి విజిట్ వీసాపై ఉద్యోగం కోసం థాయిలాండ్ కు వెళ్లిన ఇద్దరు తెలంగాణ వాసులు అక్కడ తప్పిపోయిన సంఘటన జరిగింది. నిజామాబాద్ జిల్లా షెట్పల్లి కి చెందిన శనిగరపు అరవింద్, జగిత్యాల జిల్లా ఆత్మకూరు కు చెందిన కొండ సాగర్ నవంబర్ 11న ముంబయి నుంచి బ్యాంకాక్ కు వెళ్లారని 21 నుంచి అందుబాటులో లేకుండా పోయారని అరవింద్ భార్య జల, సాగర్ భార్య కాశమ్మ మంగళవారం హైదరాబాద్ లోని ప్రవాసి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. వారి వెంట కాంగ్రెస్ ఎన్నారై సెల్ నాయకులు డా. బి.ఎం వినోద్ కుమార్, మంద భీంరెడ్డి, చెన్నమనేని శ్రీనివాసరావు లు ఉన్నారు. థాయిలాండ్ లో తప్పిపోయిన ఇద్దరి ఆచూకీ తెలుసుకోవాలని, ఏజెంట్ పై పోలీసు కేసు నమోదు చేయాలని వారు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి వారు విజ్ఞప్తి చేశారు.





విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com





## కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మ్ పర్సన్ ప్రమోదిని

వారధి న్యూస్, పెబ్బేరు:

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షవాతి ప్రభుత్వామని రైతుల కొరకు ఏర్పడ్డ ప్రభుత్వంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ప్రమోదిని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పుట్టిన సందర్భంగా మంగళవారం వ్యవసాయ మార్కెట్ ఆవరణలో వరి రైతులకు వారి ఖాతాలో డబ్బులు పడేవిధంగా మరియు క్వింటాలుకు 500 రూపాయలు వారి ఖాతాలో జమైన సందర్భంగా రైతులను సన్మానం చేసి సత్కరించారు. అనంతరం అమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల పక్షాన నిలిచి రైతు రుణమాఫీ చేసి, రైతులకు వరి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే వారి ఖాతాలో డబ్బులు జమ ఏవిధంగా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. అదేవిధంగా క్వింటాల్ కు 500 రూపాయలు అదనంగా ఇస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఆమె తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్కి శ్రీనివాస్ గౌడ్, రంజిత్ కుమార్, రాజశేఖర్, దయాకర్ రెడ్డి రామన్ గౌడ్, మోతే రాములు చెలిమిల్ల రాములు, బొ్రమోని రాములు, అక్కమ్మ, భారతి, తోక సత్యనారాయణ జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమకారుడు శ్రీకాంత్ చారి వర్ధంతి నివాళులు

వారధి న్యూస్ మహబూబ్ నగర్,

తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు తన ప్రాణాలను సమిధగా ధారపోసి.. తెలంగాణ మలిదశ ఉద్యమ జ్వాలను రగిలించిన తెలంగాణ ఉద్యమకారుడు, అమరుడు కాసోజు శ్రీకాంతాచారి 15వ వర్ధంతి సందర్భంగా అడ్డాకుల బస్టాండ్ ఆవరణంలో మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ నాయకులు భీమన్న యాదవ్ ఆధ్వర్యంలో శ్రీకాంతాచారి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ సాధనలో తన స్వరూపాన్ని అర్పించి కుటుంబానికి దూరమైన తెలంగాణ ప్రజల కుటుంబ గుండెల్లో నిలిచిపోయిన శ్రీకాంత్ చారి అని గుర్తు చేసుకున్నారు. శ్రీకాంత్ ఆచారి ఆత్మకు శాంతి చేకూరాలని ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ రెడ్డి, రమేష్, దేవోజి, శేఖర్, అప్సర్ బేగ్, రాజు నాయక్, వెంకట్ స్వామి, గాంధీ, శివన్న, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయానికి భక్తుడి ఔద ర్యం





## క్రీడలలో కొత్త గా ఆటలు ఆడుతూ చదువు ప్రాక్టీస్ చేసే గేమ్స్ ప్రవేశ పెట్టిన వి,వి రిసెర్చ్ ఎడ్యుకేషన్ ఆవిష్కర్త కు సన్మానం

- జిల్లా యువజన క్రీడా అదికారి సీతా రామ్ నాయక్

వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జిల్లా యువజన క్రీడా అదికారి సీతా రామ్ నాయక్ వివి రిసెర్చ్ ఎడ్యుకేషన్ ఆవిష్కర్త బసవోజు దేవేంద్రాచారిని మంగళ వారం తన కార్యాలయంలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా సీతా రాం నాయక్ మాట్లాడుతూ దేవేంద్రాచారి చాల కాలంగా అనేక కార్యక్రమాలు విద్యార్థుల కోసం చేస్తున్నారు. ఈ మద్య కాలంలో నంది అవార్డ్ ను, మొన్న న్యూఢిల్లీలో గ్లోబల్ అవార్డ్ ను పొందడం అందరికీ తెలిసిందే అంతే కాకుండా క్రీడా రంగంలో ఆటలు ఆడుతూ చదువు నేర్చుకొనే ఆటలు ప్రవేశ పెట్టిన ఆవిష్కరణలు త్వరలో దేశ వ్యాప్తంగా అందరు చూసే సమయం దగ్గర లో ఉందని అలాగే అందు కోసం తొలి రిసెర్చ్ ఎడ్యుకేషన్ పార్క్ మన నాగర్ కర్నూల్ లో పూర్తి స్థాయిలో చదువు కోసం ఆటల ద్వార చదువు టోర్నమెంట్ ల తెచ్చేందుకు కృషి చేస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ సెక్రటరి అమరేశ్వర్, అపరెటర్ కృష్ణయ్య, సినియర్ అసిస్టెంట్ యం జయశ్రీ పాల్గొన్నారు.

## బాధిత మహిళలకు,చిన్న పిల్లలకు భరోసా సెంటర్ సత్వర సేవలు అందించాలి..

- జిల్లా ఎస్.పి అశోక్ కుమార్ ఐపీఎస్
- భరోసా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ...

వారధి న్యూస్ , జగిత్యాల ప్రతినిధి



బాధిత మహిళలకు,చిన్న పిల్లలకు భరోసా సెంటర్ సత్వర సేవలు అందించాలని జిల్లా ఎస్.పి అశోక్ కుమార్ సూచించారు. మంగళవారం జగిత్యాల పట్టణ కేంద్రంలోని భరోసా సెంటర్ ని సందర్శించి లైంగిక, భౌతిక దాడులకు గురైన బాధితులకు భరోసా సెంటర్ లో కల్పించే న్యాయ సలహాలు,సైకలాజికల్ కౌన్సెలింగ్, వైద్య పరంగా తీసుకుంటున్న చర్యలు,మహిళల వేధింపులపై నమోదు అవుతున్న కేసుల వివరాలు అడిగి తెలుసుకొని,భరోసా సెంటర్ అందిస్తున్న సేవలు,పరిసరాలను ఎస్పీ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ మహిళల రక్షణకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందని, మహిళలకు ఎలాంటి ఆపద వచ్చిన వెంటనే స్పందిస్తూ పోలీస్ శాఖ రక్షణ కల్పిస్తుందని అన్నారు.మహిళలను,చిన్నపిల్లలను వేధిస్తే చర్యలు తప్పవని అన్నారు.లైంగిక దాడులకు గురైన బాధితులకు సత్వర సేవలు అందించాల్సిన బాధ్యత భరోసా కేంద్రం పై ఉందని తెలిపారు. లైంగిక దాడులకు గురైన బాధితులకు భరోసా కల్పిండంతో పాటు వారికి పూర్తి సహాయ సహకారాలను అందించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా పోక్సో , అత్యాచారం కేసులు జరగగానే సంబంధిత బాధితులను నేరుగా భరోసా సెంటర్ కు సంబంధిత అధికారులు తీసుకొని రాగానే చట్ట ప్రకారం వారికి అందించవలసిన సూచనలు సలహాలు తక్షణమే అందించాలని భరోసా సిబ్బందికి సూచించారు.పోక్సో, అత్యాచార కేసుల్లో బాధితులకు త్వరగా కాంపెన్సేషన్ ఇప్పించడానికి వివిధ డిపార్ట్మెంట్ అధికారులు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు.భరోసా సెంటర్ సేవల గురించి జిల్లాలో విద్యార్థులకు,మహిళలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని భరోసా సెంటర్ సిబ్బందికి సూచించారు.ఎస్పీ వెంట సీసీ రంజిత్ రెడ్డి, భరోసా సిబ్బంది ఉన్నారు.

## ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం విశేష కృషి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.

వారధి న్యూస్ మెదక్ జిల్లా ప్రతినిధి



ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు మెదక్ పట్టణ. మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు 50 రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహణ.జిల్లా కేంద్రంలో ప్రజా పాలన ...ప్రజా విజయోత్సవాల మున్సిపల్ కార్మికులకు ఆరోగ్య పరీక్షల కార్యక్రమాలు విజయవంతంగా నిర్వయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంగా జిల్లాలో ప్రజాపాలన...ప్రజా విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కు . ఇలాంటి కార్యక్రమాలు జిల్లాలో మరింతగా నిర్వహించి, ప్రజల్లో ఆరోగ్యంపై చైతన్యం కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు., ఈ క్రమంలోనే ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచి కార్పోరేట్ వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు అనంతరం మెదక్ మున్సిపాలిటీలో శానిటేషన్ వర్కర్లకు ఆరోగ్య పరీక్షలు లో భాగంగా మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్ బ్లడ్ శాంపిల్ తో టెస్ట్ చేయించుకున్నారు. . మున్సిపాలిటీలో 150 మంది పారిశుద్ధ్య సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని వారందరికీ 50 రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఏదేని అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు గుర్తించిన కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్ మాట్లాడుతూ కుల మతాలకతీతంగా నియోజకవర్గ రెసిడెన్షియల్ పాఠశాల ని ఏర్పాటు చేసి అందరికీ విద్య అందుబాటులోకి నినాదంతో ముందుకుపోతున్నామన్నారు.మహిళలకు ఉచిత బస్సు, రైతు రుణమాఫీ, సన్న దాన్యానికి 500 బోనస్, 200 లోపు యూనిట్లు వినియోగదారులకు ఉచిత విద్యుత్, 500లకు రాయితీపై గ్యాస్ ఇస్తున్నామని తెలిపారు. త్వరలో ఇండ్లు లేని నిరుపేదలకు త్వరలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, ఫిట్ నెస్ పై అవగాహన పెంచడం ప్రజలకు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు అవసరమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహణ వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం పరిరక్షణ జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటేషన్ వర్కర్స్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## వరి ధాన్యాన్ని తక్కువ రేటుకు అమ్ముకోవద్దు

- రైతులకు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కీలక సూచనలు

వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:

రైతులు ప్రైవేట్ వ్యక్తులకు తక్కువ ధరకు తమ ధాన్యాన్ని అమ్ముకోవద్దని, రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధరతో పాటు సన్న రకానికి 500ల రూపాయల బోనస్ అందిస్తుందని, రైతులు తమ ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్ముకొని నష్టపోవద్దని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. నాగర్ కర్నూల్ మండల పరిధిలోని వనపట్ల గ్రామా రైతు వేదిక వద్ద ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ బాదావత్ సంతోష్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. సన్నరకం వరికి రూ.500ల బోనస్ ఇవ్వాలన్నారు. ఎంత ధాన్యం కేంద్రానికి వచ్చిందని ఆయన ఆరా తీశారు. రైతుల నుంచి ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తామని, ట్రాన్స్ఫోర్ట్, గోనె సంచులు, ఎలాంటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. రైతులు తొందరపడి ప్రైవేటు వ్యక్తులకు వరి ధాన్యం అమ్మి నష్టపోవద్ద అని కలెక్టర్ సూచించారు. ఈ క్రమంలో ఆయన రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వరి ధాన్యం అకాల వర్షాలకు తడవకుండా చూడాలని నిర్వాహకులను ఆదేశించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు అసౌకర్యం జరగకుండా వెంటనే రైస్ మిల్లుకు తరలించే ఏర్పాట్లు చేశామన్నారు. ఈ క్రమంలో కలెక్టర్ రైతులకు కీలక సూచనలు చేశారు. తక్కువ రేటుకు అమ్ముకోవద్దు అని తెలిపారు. ప్రభుత్వం ద్వారానే అమ్ముకోవచ్చని పూర్తి గిట్టుబాటు ధర తో పాటు సన్న రకానికి 500ల బోనస్ లభిస్తుందన్నారు. తేమ శాతం పరిశీలించి వెంటనే కొనుగోలు చేసి అందుకు మూడు రోజుల్లోనే డబ్బులు రైతుల ఖాతాలో నేరుగా జమ చేస్తున్నామని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది ఉన్న నేరుగా తమకు ఫిర్యాదు చేయవచ్చునని, వాటిని వెంటనే సరి చేస్తామని తెలియజేశారు. కలెక్టర్ వెంట వరి కొనుగోలు కేంద్రం నిర్వహణకులు రైతులు తదితరులు ఉన్నారు.



## పూర్తి కావస్తున్న సర్వే నమోదు ప్రక్రియ

వారధి న్యూస్ _ఆత్మకూర్.,

ఆత్మకూరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం నందు మండలంలోని వివిధ 14 గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటిని సమగ్ర కుటుంబ సర్వే ఆన్లైన్లో నమోదు ప్రక్రియ దాదాపు పూర్తి అవుతున్నట్లు ఎంపీడీవో శ్రీ రామ్ రెడ్డి మంగళవారం పేర్కొన్నారు. ఇట్టి నమోదు ప్రక్రియ 99% పూర్తయిందని ఈ సందర్భంగా తప్పులు లేకుండా నమోదు చేయాలని కంప్యూటర్ ఆపరేటర్లకు సూచించారు.




## గ్యాస్ సిలిండర్ల సబ్సిడీ పత్రాల అందజేత.

వారధి న్యూస్ _ఆత్మకూరు.,

అమరచింత మండల పరిధిలోని సింగంపేట గ్రామంలో మంగళవారం ఉదయం గ్రామ పంచాయతీ దగ్గర గ్రామస్తులకు మందులు అయినా గ్యాస్ సబ్సిడీ పత్రాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం మహాలక్ష్మి పథకంలో భాగంగా ఇది సిలిండర్ సబ్సిడీ పత్రాలు ఇస్తున్నట్లు వారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహులు, బాలయ్య ,రఫిక్ ,వడ్డే శీను, రంగన్న, మోహన్, ఆనంద్, జైపాల్, ఎండి రఫీక్, వడ్డే వెంకటేష్, పాల్గొన్నారు.



## కొత్తగూడెం ఏరియా ఆద్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

వారధి న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించికొని మంగళవారం కొత్తగూడెం ఏరియా ఆద్వర్యంలో రుద్రంపూర్ ఆర్‌సిఓఏ క్లబ్ నందు దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. పాల్వంచలో దివ్యాంగుల కొరకు నిర్వహిస్తున్నటువంటి శాంతి వెల్ఫేర్ డెఫ్ అండ్ డంబ్ మెంటల్లీ హాండిక్యాపిడ్ స్కూల్ నుండి గౌతమి స్పెషల్ స్కూల్ నుండి వచ్చిన 50 మంది దివ్యాంగులు ఆటలపోటీలలో ఉత్సాహముగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కొత్తగూడెం ఏరియా జిఎం ఎం.షాలేం రాజు పాల్గొని మాట్లాడుతూ సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఆదేశాల మేరకు ఈ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. దివ్యాంగులకు సేవ చేస్తే దేవునికి సేవ చేసినట్లే అని వారి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతుగా సహాయాన్ని అందించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా దివ్యాంగుల కొరకు శాంతి వెల్ఫేర్ స్కూల్, గౌతమి స్పెషల్ స్కూల్ చేస్తున్నటువంటి కృషిని అభినందించారు. ఈ కార్యక్రమానికి జిఎంతో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె గట్టయ్య, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఎస్ఓటు జిఎం జివి కోటిరెడ్డి, డిజిఎం (పర్సనల్), బి.శివ కేశవరావు, సీనియర్ పి.ఓ. పర్సనల్ మజ్జి మురళి, ఏరియా సెక్యూరిటి ఆఫీసర్ వి.శ్రీనివాసరావు, శాంతి వెల్ఫేర్ స్కూల్ ప్రిన్సిపల్ క్రిసోలైట్, గౌతమి స్పెషల్ స్కూల్ ప్రిన్సిపల్ గౌతమి, ఉపాధ్యాయులు, మంది దివ్యాంగులు, సేవా కోఆర్డినేటర్ సిహెచ్.సాగర్, సింగరేణి సేవా సెక్రెటరీ అనిత, సేవా సభ్యులు పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైకల్యం అనేది శరీరానికి కానీ సంకల్పానికి కాదు

- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్
- దివ్యాంగుల అభివృద్ధికి పూర్తిస్థాయిలో అండగా ఉంటా
- నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి

వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:



దివ్యాంగులు మనోధైర్యంతో అన్నిరంగాల్లో రాణించాలని, దివ్యాంగులకు పూర్తిస్థాయిలో అండగా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం పనిచేస్తుందని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్‌రెడ్డి అన్నారు. డిసెంబర్ 3న ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని సాయి గార్డెన్లో ఏర్పాటు చేసిన సమావేశానికి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభం చేశారు ఇద్దరు దివ్యాంగులకు ల్యాప్టాప్ లను, రాష్ట్ర, జిల్లాస్థాయిలో నిర్వహించిన క్రీడల్లో మొదటి, రెండవ స్థానాల్లో గెలుపొందిన దివ్యాంగులకు బహుమతులు, సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. అంతకుముందు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ...దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలని, కలెక్టర్ సూచించారు. జిల్లా యంత్రాంగం దివ్యాంగులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కలెక్టర్ వెల్లడించారు. నాగర్ కర్నూలు జిల్లాలో 21,794మంది వివిధ లోపాల దివ్యాంగులు ఉన్నారని, 12,777 మంది దివ్యాంగులకు ప్రభుత్వం నుండి 4016రూపాయల పింఛన్ అందుతుందని తెలిపారు. దివ్యాంగులు తమ దృష్టికి తెచ్చిన సమస్యలను జిల్లా స్థాయిలో పరిష్కరించే సమస్యలను పరిష్కరిస్తామని, రాష్ట్రస్థాయి లో పరిష్కరించే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. అసలైన దివ్యాంగులకు కాకుండా ఇతరులకు ఎవరికైనా సదరం సర్టిఫికెట్లు అందినట్లయితే వెరిఫికేషన్ చేయించి నిలుపుదల చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. దివ్యాంగులకు ఇందిరమ్మ ఇళ్లలో నాలుగు శాతం రిజర్వేషన్ నుండి ఐదు శాతం పెంపుదలకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. దివ్యాంగుల రుణ మంజూరుకు సంబంధించి బ్యాంకర్లతో ఎమ్మెల్యేలు, ఎంపీతో చర్చించి, అత్యధికంగా రుణాలు అందేలా కృషి చేస్తామన్నారు సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం కృత నిశ్చయంతో ఎల్లవేళలా పనిచేస్తుందని చెప్పారు. వైకల్యం అనేది శరీరానికే కానీ, సంకల్పానికి కాదని కలెక్టర్ అన్నారు. తాము ఎవరికీ తీసిపోమని నిరూపిస్తూ అన్ని రంగాల్లో ముందుకు పోతున్న దివ్యాంగులందరికీ ప్రపంచ దివ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు 'అని కలెక్టర్ తెలిపారు. నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ.. దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. శారీరక లోపాలను అధిగమించి నేడు దివ్యాంగుల సైతం అన్ని రంగాల్లో దూసుకొని వెళ్తున్నారని తెలిపారు. ఆత్మవిశ్వాసానికి ప్రతీక దివ్యాంగులని అన్నారు. నియోజకవర్గంలోని దివ్యాంగుల సంక్షేమానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. దివ్యాంగుల రిజర్వేషన్లకు, సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని, అసెంబ్లీలో కూడా చర్చిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తాను ఎల్లవేళలా పిలిస్తే పలుకుతానని, మీ అందరికీ అందుబాటులో ఉంటూ మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇల్లు, నాగర్ కర్నూల్ పట్టణంలో కొత్తగా ఏర్పాటు చేసే లేఅవుట్లు యందు స్థలాలను కూడా దివ్యాంగులకు కేటాయించేలా కృషి చేస్తానన్నారు. పలువురు దివ్యాంగ నాయకులు మాట్లాడుతూ..... రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తమ సమస్యలన్నీ పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా 2009లో దివ్యాంగులకు కేంద్ర ప్రభుత్వం 300 రూపాయలు నెలకు అందిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం నుండి 200 రూపాయలు అందించేదని, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం 300ల రూపాయలు అందిస్తుందని, కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 4016 రూపాయలు అందిస్తుందని రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా మరో రెండు వేల రూపాయలు పెంచాలని పలువురు దివ్యాంగులు డిమాండ్ చేశారు. దివ్యాంగుల సమస్యలకు ఎమ్మెల్యే, కలెక్టర్ అందరూ కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా డి డబ్ల్యుఓ రాజేశ్వరి, డిఆర్డిఏ అదనపు పీడీ లక్ష్మీనారాయణ, సమగ్ర శిక్ష అభియాన్ కోఆర్డినేటర్ బరపటి వెంకటయ్య, జిల్లా క్రీడల అధికారి సీతారాం నాయక్, రాష్ట్ర, జిల్లా స్థాయి దివ్యాంగ నాయకులు కందనూరు నిరంజన్, రాజశేఖర్, శ్రీశైలం, శంకర్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి వ్యతిరేక వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన కలెక్టర్



వారధి న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:ఈ నెల 9న అంతర్జాతీయ అవినీతి నిరోధక దినోత్సవం సందర్భంగా శనివారం నుంచి వారం రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా అవినీతి వ్యతిరేక వారోత్సవాలను నిర్వహిస్తున్న నేపథ్యంలో అవినీతి నిరోధక శాఖకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మంగళవారం ఆయన ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వై.రమేష్, ఇన్స్పెక్టర్ ఎన్.శేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం కప్ పోటీల్లో జిల్లాను అగ్రగామిగా నిలపాలి

- *రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యానికి అత్యంత ప్రాధాన్యత
- జిల్లా అదనపు కలెక్టర్ నాగేష్
- మెదక్ మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్

వారధి న్యూస్ మెదక్ జిల్లా ప్రతినిధి



మెదక్ బాలుర జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణం నుండి రాందాస్ చౌరస్తా వరకు ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు లో భాగంగా 02 కే రన్ నిర్వహణ క్రీడాకారులు, వివిధ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాల, విద్యార్థిని విద్యార్థులు, క్రీడాభిమానులతో ఉత్సాహవంతంగా కొనసాగింది, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం పూర్తికానున్న నేపథ్యంలో డిసెంబర్ 1 నుండి 9 వరకు నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సంబరాలలో భాగంగా మంగళవారం డిసెంబరు మూడవరోజు మెదక్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణం నుండి రాందాస్ చౌరస్తా వరకు జిల్లా క్రీడల శాఖ ఆధ్వర్యంలో సీఎం కప్ ను పురస్కరించుకుని ఏర్పాటుచేసిన 2కె రన్ ను అదనపు కలెక్టర్ నగేష్, మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఉపాధ్యాయులు జిల్లా అధికారులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, క్రీడాకారులు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ఈ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు జిల్లాలో సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని ఈనెల 7, 8 తేదీల్లో గ్రామస్థాయిలో, 10 నుండి 12వ తేదీ వరకు మండల స్థాయిలో, 16 నుండి 21వ తేదీ వరకు జిల్లా స్థాయిలో ఆయా కమిటీల ఆధ్వర్యంలో వివిధ క్రీడా అంశాల్లో సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు, తెలిపారు. మెదక్ జిల్లా నుండి ఈ పోటీల్లో క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు.మెదక్ జిల్లా క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయితోపాటు అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలని అదనపు కలెక్టర్ ఆకాంక్షించారు. మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్యానికి ప్రాధాన్యత కల్పిస్తుందని మహిళలకు ఉచిత బస్సు అతిపెద్ద విజయం అని, ఉచిత కరెంటు గ్యాస్ సబ్సిడీ ,రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఇవన్నీ ప్రజలకు అందిస్తూ రైతాంగానికి పెద్ద పీట వేస్తుందని చెప్పారు. ఈ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు మెదక్ జిల్లాలో ఇంత ఘనంగా నిర్వహించడానికి జిల్లా పాలనాధికారులు తీసుకుంటున్న చొరవ అభినందనీయమని అన్నారు. 2కె రన్ ద్వారా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు తెలిసే విధంగా ప్రచార నిర్వహిస్తున్నామన్నారుఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల నిర్వహణ అధికారి దామోదర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ సంక్షేమ అధికారి జమ్లా నాయక్, ఎస్సీ సంక్షేమ అధికారి శశికళ, మెదక్ పట్టణ క్రీడాకారులు, క్రీడాభిమానులు ,వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తుకి బాటలు వేయాలి

రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి

వారధి న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:

ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తు లక్ష్యాలను సాధించే విధంగాబాటలు వెయ్యాలన్నారు. మంగళవారం రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి అశ్వాపురం మండలం గొంది గూడెంగిరిజన సంక్షేమ బాలురపాఠశాల, వసతి గృహం, మణుగూరు జడ్పీ హెచ్ఎస్ పాఠశాల అశోక్ నగర్ ఎంపీపీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో భాగంగా ఆయన పాఠశాలల్లో విద్యార్థులకు చేపట్టిన వసతి సదుపాయాలు, స్టోర్ రూమ్, మరుగుదొడ్లు, ల్యాబ్లు, వంటశాలలు, స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. గొందిగూడెం గ్రామంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో మరుగుదొడ్లలో ట్యాప్ లు లీకేజీను గుర్తించిరిపేరు చేయించాల్సిందిగా ఆదేశించారు. వంటశాలలో మధ్యాహ్న భోజన పథకం వసతి గృహంలో విద్యార్థులకు ఒకే చోట వేరువేరు పదార్థాలు వండటం గమనించిన ఆయన ఒకే చోట విద్యార్థులకు వేరువేరు పదార్థాలు వడ్డించడం సరికాదని అందరికీ ఒకే రకమైన భోజనం అందించాలని ఆదేశించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. వంటశాలలో యంత్ర పరికరాలు పనిచేయకపోవడం, కట్టెల పొయ్యి మీద వండటం ఆయన గుర్తించి వెంటనే వంట పరికరాలని రిపేరు చేయించాల్సిందిగా ఆదేశించారు. మణుగూరు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో వంటశాల తరగతి గదులను పరిశీలించి ఉపాధ్యాయులు విద్యార్థులకు ఏ విధంగా బోధిస్తున్నారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఎనిమిదో తరగతి తెలుగు మీడియం గదిలో విద్యార్థులతో ముచ్చటించారు. కొంతమంది విద్యార్థులు కలెక్టర్, ఇంజనీర్, డాక్టర్ అవుతామని అన్నారు. ఇంజనీర్ డాక్టర్ చదవాలంటే తెలుగు మీడియం ఎందుకు ఎంచుకున్నారని ఆయన విద్యార్థులను అడిగారు. ఉన్నత చదువులు చదవాలంటే ఇంగ్లీష్ మీడియం ఇంగ్లీష్ లో పట్టు సాధించాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు.



## అమరవీరుడు కాసోజు శ్రీకాంతాచారికి ఘన నివాళి

వారధి న్యూస్, కొల్లాపూర్ :

మలిదశ తొలి ఉద్యమకారుడు అమరవీరుడు కాసోజు శ్రీకాంతాచారి 15వ వర్ధంతిని మంగళవారం కొల్లాపూర్ పాలమూరు యూనివర్సిటీ పీజీ సెంటర్ లో విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు భరత్ యాదవ్ మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమంలో కాసోజు శ్రీకాంతచారి తన ప్రాణాలను పణంగా పెట్టి సీమాంధ్ర పాలకుల నిరంకుశ తీరును ప్రపంచానికి చాటి చెప్పారని వారు తెలిపారు. 2009 డిసెంబర్ 3న కాసోజు శ్రీకాంతాచారి తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి ఊపిరి పోశారన్నారు. ఈ సందర్భంగా ఆయనను స్మరిస్తూ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి విద్యార్థులు నివాళులర్పించారు. శ్రీకాంత్ చారి గుర్తింపు కోసం రాష్ట్రంలో ఒక జిల్లాకు ఆయన పేరు పెట్టాలని పీజీ కళాశాల విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మహేష్, భరత్, రాము ,ప్రకాష్, వంశి యాదవ్ , స్వాతి, రాజేశ్వరి, అమరగిరి భరత్ యాదవ్ పాల్గొన్నారు .



## దివ్యాంగులకు రూ.6వేల పెన్షన్ అందిస్తాం

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రంగినేని జగదీశ్వరుడు

వారధి న్యూస్ , కొల్లాపూర్ :

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా కొల్లాపూర్ పట్టణంలోని శ్రీవాణి విద్యానికేతన్ పాఠశాలలో దివ్యాంగులకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రంగినేని జగదీశ్వరుడు. శాలువాలు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రంగినేని జగదీశ్వరుడు మాట్లాడుతూ.... దివ్యాంగులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఎవరి తోడు ఆసరా లేకున్నా స్వయం ఉపాధి పొందుతూ వారు తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని దివ్యాంగులు అనేక రంగాలలో ఎంతోమంది రాణించారని వారి మేధస్సును వారు చేసిన సేవలను ఆయన కొనియాడారు. దివ్యాంగ సోదరులు ఇతరులకు ఏమాత్రం తీసిపోరని , వారి పట్ల మానవత్వంతో ఉండాలని సభ్య సమాజం శక్తి వంచన లేకుండా వారికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. దివ్యాంగ సోదర సోదరీమణులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సకల సౌకర్యాలు గౌరవపూర్వకమైన వేతనాలను కల్పించి వారిని ఆదుకోవాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో దివ్యాంగులకు ప్రతి నెల 6 వేల రూపాయల పెన్షన్ సౌకర్యం కల్పిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో జమీల్ ,అహ్మద్ ఖాన్ ,వెంకటస్వామి, జావేద్ ఖాన్ పాల్గొన్నారు.

# యాసంగికి "రైతు భరోసా"

- అన్నదాతల్లో ఆశలు
- ఎకరానికి రూ. 7.500 పంపిణీకి కసరత్తు
- జిల్లాలో2.80 లక్షల ఎకరాల్లో సాగు అంచనా

వారధి న్యూస్, మెదక్ జిల్లా ప్రతినిధి :

జిల్లాలో వానకాలం సాగు ముగిసింది. ధాన్యం కొనుగోలు చివరి దశకు చేరుకున్నాయి. యాసంగి సాగుకు రైతులు సన్నద్ధం అవుతున్నారు. జిల్లా వ్యాప్తంగా ఐదు లక్షల వైద్యులకు వ్యవసాయ భూములు ఉండగా ఏటా సుమారు నాలుగు లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారు.కాగా ఈ ఆసంగి సీజన్లో 2.80 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగు కానున్నట్లు ఇప్పటికే వ్యవసాయ శాఖ అధికారులు ప్రకటించారు. గడిచిన వానకాలం సీజన్లో కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడి సాయం అందించలేదు. ఇస్తుందో లేదోనని రైతులు ఆందోళన చెందారు. అయినా యాసంగికి




పెట్టుబడి సాయం ఇస్తామని ఇటీవలే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**వానకాలం మొండి చేయి :**

ఎన్నికల ప్రచారంలో భాగంగా అధికారం లోకి వస్తే ఎకరాకు రూ. 15 వేల చొప్పున పంటకు రూ. 7. 500 పెట్టుబడి ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వం ఇచ్చిన విధంగానే ఎకరాకు రూ. 5 వేల చొప్పున జిల్లాలో2.63.933 ఎకరాలకు రూ.132కోట్లు మంజూరు చేసింది. అనంతరం ఈ ఏడాది వానకాలం సీజన్లో రైతులకు పెట్టుబడి సాయం అందించలేదు. గత ప్రభుత్వం సాగులో లేని భూములకు సైతం రైతుబంధు ఇచ్చిందని. తమ ప్రభుత్వం సాగులో ఉన్న భూములకె పెట్టుబడి సాయం ఇస్తామని ప్రకటించింది. అది కూడా ఎన్ని ఎకరాల వరకు ఇవ్వాలని అంశంపై నేరుగా రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించింది. మెజార్టీ రైతులు పదే ఎకరాల వరకు మాత్రమే పెట్టుబడి సాయం ఇవ్వాలని అది కూడా సాగు చేసే భూములకే ఇవ్వాలని చెప్పడంతో వ్యవసాయ శాఖ అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. అయితే ఈ ప్రక్రియ అంతా 2023 ఆగస్టు మాసంలోనే పూర్తయింది. దీనికి అనుగుణంగానే సంక్రాంతి నుంచి రైతు భరోసాను అందించే విధంగా విధివిధానాలను ఖరారు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈనెల రెండో వారంలో నిర్వహించే శాసనసభ సమావేశాల్లో రైతు భరోసా పై స్పష్టత రానుంది. కౌలు రైతులకు సంబంధించి కూడా రూ. 12, వేల చొప్పున సాయం అందించనున్నట్లు ప్రకటించింది. వీటిపై కూడా విధివిధానాలు వస్తాయని భావిస్తున్నారు.

**రూ.2.10 కోట్లు అవసరం :**

యాసంగిలో జిల్లా వ్యాప్తంగా 2.80 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగుతాయని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. ఈ లెక్కన ఎకరాకు రూ. 15 వేలు అమలు చేస్తే రూ.7.500 చొప్పన 2.80 లక్షల ఎకరాలకు రూ.2.10 కోట్ల పెట్టుబడి సాయం రైతులకు అందనుంది.



# ఘనంగా ప్రజా పాలన సంబరాలు

**సంఘాలకు బ్యాంకు రుణాల చెక్కు అందజేసిన మునిసిపల్ చైర్ పర్సన్ మేకల రమ్య**

వారధి న్యూస్, కొల్లాపూర్ :

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా కొల్లాపూర్ పట్టణంలో ప్రజా పాలన సంబరాలు మంగళవారం నిర్వహించారు. కొల్లాపూర్ మున్సిపల్ చైర్మన్ మేకల రమ్య కమిషనర్ శ్రీనివాసన్ ఆధ్వర్యంలో పట్టణంలో ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ప్రజలకు అవగాహనా కల్పిస్తూ ర్యాలీని నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి లో మహిళా సంఘ సభ్యులకు , శానిటేషన్ సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య సేవలు ఉచిత మందులు అందజేశారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా మహిళా సంఘాలకు 1,07,36000 మంజూరు అయిన బ్యాంకు రుణాల చెక్కుల ను మహిళా సంఘాల సభ్యులకు మున్సిపల్ చైర్మన్ మేకల రమ్య , కమిషనర్ శ్రీనివాసన్, మున్సిపల్ కౌన్సిలర్లు అందజేశారు. అదేవిధంగా కొల్లాపూర్ మున్సిపాలిటీ లో విధులు నిర్వహిస్తున్న శానిటేషన్ సిబ్బందికి పీపీఈ కిట్స్ వారు అందజేశారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగుల ను శాలవా పూలమాలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మేకల రమ్య మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారు సంవత్సరంలోనే రాష్ట్రం లో ఉన్న అన్ని వర్గాలకు న్యాయం చేకూర్చేందుకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు పరుస్తూ ముందుకు సాగుతుందని, కొల్లాపూర్ నియోజక వర్గంలో మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో కొల్లాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి సాధించిందని ఆమె పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కొల్లాపూర్ మరింత అభివృద్ధి కానుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు మెప్మా అధికారులు సిఆర్పి, ఆర్పి లు మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .



# వరి ధాన్యం వర్షా నికి తడవకుండ చర్యలు తీసుకోవాలి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

వారధి న్యూస్, పెబ్బేరు:

వర్షాలకు వరి ధాన్యం తడిచిపోకుండా జాగ్రతలు తీసుకొని ఎప్పటికప్పుడు ధాన్యాన్ని తరలించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు ఆదేశించారు. మంగళవారం పెబ్బేరులో సహకార సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని అయన సందర్శించారు. సంధర్బంగా రైతులు పండించిన ధాన్యం వర్షానికి తడచిపోకుండ సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించాలని తెలిపారు. మిగిలిన వాటిపై టార్పాలిన్ లు కప్పేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

అనంతరం సాయి గోపాల్ రైస్ మిల్లును సందర్శించి ధాన్యం నిల్వలపై రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.



# మున్సిపాలిటీ కార్మికులకు ఆరోగ్య పరీక్షలు

వారధి న్యూస్, పెబ్బేరు:

ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాలలో భాగంగా సి డి ఎం ఏ ఆదేశముల మేరకు మంగళవారం పెబ్బేరు మున్సిపల్ కార్యాలయం లో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసి మున్సిపల్ కార్మికులకు అరోగ్య పరీక్షలు నిర్వహించారు. సంధర్బంగా మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్ మాట్లాడుతూ పెబ్బేరు పట్టణం శుభ్రంగా ఉంచుటంలో ముఖ్యకారణం సానిటేషన్ వర్కర్లు అని అలాంటి మీరు ఆరోగ్యం పైన నిర్లక్ష్యం వహించకుండా ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. కార్మికుల ఆరోగ్యం కోసమే హెల్త్ క్యాంప్ చేపట్టినట్టుగా వెల్లడించారు. ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర మున్సిపల్ కార్మికులకు మందులను అందుబాటు లో ఉంచాలనిట్ వైద్య సిబ్బందిని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ కర్రెస్వామి మున్సిపల్ కమిషనర్ గణేష్ బాబు, మెడికల్ ఆఫీసర్ చంద్రశేఖర్, కౌన్సిలర్లు సువర్ణ వెంకట్రాములు, పద్మ వేణు హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్ గారు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ యోగేష్ కుమార్, మెడికల్ సిబ్బంది మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# పక్కాగా ఆ సంఘం ఆర్థిక దోపిడికి పాల్పడింది

- * ఫోర్జరీ సంతకాలతో కార్మికులను మోసం చేసిన ఐ ఎన్ టి యు సి
- * అక్రమ సభ్యత్వం రికవరీని నిలిపివేయండి
- * అధికారి సంతకం సింగరేణి ముద్ర లేని ఆథరైజేషన్ లేఖలను ఎలా అనుమతించారు..?
- * వర్కర్స్ యూనియన్ కేంద్ర కార్యదర్శి వంగా వెంకట్

వారధి న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:

ఫోర్జరీ సంతకాలతో సభ్యత్వ అంగీకార పత్రాలు సమర్పించి ఐఎన్టియుసి సంఘం ఆర్థికదోపిడిని ప్రారంభించిందని, దీనిపై సింగరేణి యాజమాన్యం స్పందించి తక్షణమే రికవరీకి నిలుపుదల చేసి కార్మికులకు న్యాయం చేయాలనీ సింగరేణి గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) కేంద్రకమిటీ కార్యదర్శి వంగా వెంకట్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. యూనియన్ కార్యాలయం "శేషగిరిభవన్"లో మంగళవారం వారు మాట్లాడుతూ గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలకు కార్మికుడి అనుమతితో ఆథరైజేషన్ లెటర్ ద్వారా ప్రతినెలా వేతనంనుంచి రికవరీ చేసి సంఘాల ఖాతాలో జమచేయాల్సి ఉంటుందని ఇందుకు విరుద్దంగా ఐఎన్టియుసి సంఘం అక్రమాలకు పాల్పడిందని ఆరోపించారు. ముద్రించిన ఆథరైజెషన్ లేటర్లు యాజమాన్యానికి సమర్పిస్తే సింగరేణి యాజమాన్యం ముద్ర, పర్సనల్ జనరల్ మేనేజర్ సంతకంచేసిన అనంతరం యూనియన్లకు అందించిన తర్వాత కార్మికుని నుంచి సంతకం తీసుకొని యాజమాన్యానికి సమర్పించాల్సి ఉంటుందని ఆ లేఖల ద్వారా నెలకు ఆ కార్మికుల నుంచి రూ.యాభై చొప్పున రికవరీ చేసి గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల ఖాతాల్లో జమచేయాల్సి ఉంటుందన్నారు. దీనికి భిన్నంగా అధికారుల సంతకం సింగరేణి యాజమాన్యం ముద్ర లేకుండానే ముందస్తుగా కార్మికుల సంతకాలతో సమర్పిస్తే రెండు నెలలకు సంబంధించి సభ్యత్వం రికవరీ చేశారని ఇది సరైంది కాదన్నారు. ఫోర్జరీ సంతకాలు అధికారి సంతకం సింగరేణి స్టాంపు లేకుండా రికవరీ చేయడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని దీనిపై విచారణ జరిపి నష్టపోయిన కార్మికులకు న్యాయం చేయాలనీ రికవరీ చేసిన సొమ్మును తిరిగి కార్మికుల ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కేంద్ర కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి జి.వీరాస్వామి, కొత్తగూడెం కార్పొరేట్ బ్రాంచిల కార్యదర్శులు వట్టికొండ మల్లికార్జున్ రావు, రమణమూర్తి, నాయకులు రాములు, సందెబోయిన శ్రీనివాస్, గోపి కృష్ణ పాల్గొన్నారు.

# మంద కృష్ణ మనువాది

- వివేక్ ను విమర్శిస్తే ఊరుకునేది లేదు
- -పూటకో పార్టీకి సపోర్ట్ చేసే మాదిగలు
- -మాల నేతలను విమర్శిస్తే ఖబడ్దార్
- మాల విద్యార్థి సంఘం ఓయూ నేత ఏనుపోతుల అరుణ్ కుమార్

వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:

డిసెంబర్ 1న హైద్రాబాద్ సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో మాలల సింహ గర్జన భారీ బహిరంగ సభ గ్రాండ్ సక్సెస్ కావడంతో మతిభ్రమించిన మాదిగలు మాల సామాజిక వర్గానికి చెందిన నేత చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని, మాలలపై విషం కక్కుతున్న మనువాది మందకృష్ణకు సింహ గర్జనతో తగిన గుణపాఠం చెప్పామని మాదిగ నేతల తాటాకు చప్పులకు భయపడే ప్రసక్తే లేదని మాల విద్యార్థి



సంఘం ఓయూ నేత అరుణ్ కుమార్ హెచ్చరించారు. అచ్చంపేట లో కొంత మంది మాదిగ చోట మోట నేతలు పూటకో పార్టీలకు సపోర్ట్ చేస్తూ మను వదులుకు సపోర్ట్ గా ఉంటూ మాలల ను మను వదులు గా అనడం సిగ్గుగ ఉందని అన్నారు.

మా నాయకుడు చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఉరుకునే దే లేదు అని హెచ్చరించారు.



# శ్రీ ఉమామహేశ్వర దేవాలయం నిత్యాన్నదానానికి 25 వేల విరాళం

వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:

అచ్చం పేట నల్లమల కొండల్లో వెలసినశ్రీ ఉమామహేశ్వర దేవస్థానం నిత్యాన్నదానానికి 25 వేల విరాళం ను అందజేశారు భక్తులు. వనపర్తి జిల్లా కు చెందిన విజయలక్ష్మి శ్రీ ఉమామహేశ్వర దేవస్థానాన్ని మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వనపర్తి కి చెందిన విజయలక్ష్మి వారి భర్త క్రి:శే : నరసింహ రెడ్డి జ్ఞాపకార్థం ఇరవై అయిదు వేల రూపాయలు విరాళం అందించారు,వారికి చైర్మన్ బీరం మాధవరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.వారికి వారి కుటుంబానికి శ్రీ ఉమామహేశ్వర స్వామి అనుగ్రహం వుండాలని కోరుకుంటున్నాము.



# సంక్షేమ కార్యక్రమాలు అమలు

వారధి న్యూస్ మహబూబ్ నగర్,

దివ్యాంగుల సంక్షేమ కోసం ప్రభుత్వం సంక్షేమ కార్య క్రమాలు అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మంగళవారం అంబేడ్కర్ అడిటోరియం లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను జ్యోతి ప్రజ్వలన చేసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగులకు సమాన అవకాశాలు,గౌరవంగా జీవించేందుకు కేంద్ర ప్రభుత్వం దివ్యాంగుల హక్కుల చట్టం 2016 అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో దివ్యాంగుల సమస్య లు పరిష్కారం చేయుటకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దివ్యాంగూలకు ఆంగవైకల్య నిర్దారణ కు సదరం క్యాంపులు జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో మంగళ,బుధ,గురువారాల్లో నవంబర్ మాసం లో నిర్వహించి 600 మందికి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.ఇంకా మిగిలిన వారికి మీ సేవ ద్వారా స్లాట్ ల ప్రకారం డిసెంబర్ మాసం లో సదరం క్యాంపులు నిర్వహణ షెడ్యూల్ బుధవారం ప్రకటించ నున్నట్లు తెలిపారు. 2 బెడ్ రూం ఇండ్ల కేటాయింపు లో దివ్యాంగుల కు 5 శాతం కోటా కల్పించినట్లు,అర్హత కలిగిన వారికి 2 బెడ్ రూం ఇండ్ల కేటాయింపు చేయనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కు స్థలం ఉన్న వారికి అర్హులైన దివ్యాంగులకు 5 లక్షల రూ.లు సహాయం అందించడం జరుగుతుందని అన్నారు. పెన్షన్ లు ప్రభుత్వం ఆదేశాలు ననుసరించి మంజూరు చేయ నున్నట్లు తెలిపారు.పలువురు స్వచ్ఛంద సంస్థలు దివ్యాంగులు కోరినట్లు సీనియర్ సిటిజన్ లు,దివ్యాంగులకు హోం,దివ్యాంగులకు క్రీడా స్థలం కు పరిశీలించి చర్యలు తీసుకుంటామని,మహిళా శిశు సంక్షేమ శాఖ,వైద్య ఆరోగ్య శాఖ,డి.ఆర్.డి. ఓ లను ఇందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి డి .ఇందిర మాట్లాడుతూ దివ్యాంగుల హక్కుల చట్టం గురించి అవగాహన కలిగి ఉండాలని అన్నారు.దివ్యాంగులకు చట్ట పరంగా లీగల్ గా సహాయం కోసం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ను సంప్రదించాలని అన్నారు. పారా లీగల్ వాలంటీర్ గా కమిటీ లలో దివ్యాంగులు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. డి.ఆర్.డి. ఓ నర్సింహులు మాట్లాడుతూ జిల్లాలో 13285 మందికి 5 కోట్ల 33 లక్షల ప్రతి నెల పెన్షన్ లు అంద చేస్తున్నట్లు తెలిపారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా దివ్యాం గులకు జాబ్ కార్డ్ జారీ చేసి నర్సరీ ల నిర్వహణ, వాటరింగ్ పనుల ద్వారా ఉపాధి కల్పిస్తున్నట్లు తెలిపారు. లీడ్ బ్యాంకు మేనేజర్ భాస్కర్ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com



# నేను చేసిన అతిపెద్ద తప్పు అదే..



హీరోయిన్ రకుల్ ప్రీత్‌సింగ్ రీసెంట్‌గా గాయపడిన విషయం తెలిసిందే. అయితే.. ఆమె గాయానికి గల కారణం మాత్రం ఎవరికీ తెలీదు. రీసెంట్‌గా ఈ విషయంపై రకుల్ స్పందించింది. తానెందుకు గాయపడిందో ఓ ఇంటర్వ్యూలో వివరంగా చెప్పింది. 'అది అక్టోబర్ 5. ఎప్పట్లాగే ఉదయం జిమ్‌కి వెళ్లాను. 80 కేజీలు లిఫ్ట్ చేశాను. ఉన్నట్టుండి వెన్నులో నొప్పి మొదలైంది. జిమ్‌లో ఇలాంటి నొప్పులు సహజం. అందుకే పట్టించుకోలేదు. ఇంటికెళ్లి, రెడీ అయ్యి షూటింగ్‌కి వెళ్లిపోయాను. నేను చేసిన అతిపెద్ద తప్ప అదే. షూటింగ్ ముగించుకొని రాత్రి ఇంటికి వచ్చాక, నొప్పి అధికమైంది.
వంగలేకపోయాను. చివరకు దుస్తులు కూడా మార్చుకోలేకపోయాను. జిమ్‌కి వెళ్లడం ఆపితే తగ్గిపోతుందిలే అనుకొని నాలుగురోజులు జిమ్‌కి గ్యాప్ ఇచ్చాను. నాలుగోరోజు నడుము కింద భాగం మొద్దుబారిపోయింది. బీపీ కూడా డౌన్ అయ్యింది. ఉన్నట్టుండి స్పృహ కోల్పోయాను. ఇంట్లో వాళ్లు హుటాహుటిన హాస్పిటల్‌కి తీసుకెళ్లారు. నేను ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే.. జిమ్ చేసేవాళ్లు వెన్ను నొప్పిని తేలిగ్గా తీసుకోవద్దు. అది లైఫ్‌నే ప్రమాదంలో పడేసే ఛాన్సుంది. ఏదేమైనా ప్రస్తుతమైతే నా ఆరో గ్యం కుదుటపడింది. నేను బాగానే ఉన్నాను' అంటూ చెప్పుకొచ్చింది రకుల్.



## 'సంక్రాంతికి వస్తున్నాం' ఫస్ట్ సింగిల్ గోదారి గట్టు రిలీజ్

విక్టరీ వెంకటేష్, అనిల్ రావిపూడి, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్లాక్‌బస్టర్ కాంబినేషన్ హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'సంక్రాంతికి వస్తున్నాం'తో అలరించబోతున్నారు. ఇది వారి సక్సెస్ ఫుల్ కొలాబరేషన్ లో హ్యాట్రిక్ మూవీ. దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మించిన ఈ చిత్రం మ్యూజిక్ ప్రమోషన్లు మేకర్స్ ఫస్ట్ సింగిల్ గోదారి గట్టు సాంగ్ విడుదల చేయడంతో ప్రారంభమయ్యాయి. గోదారి గట్టు లీడ్ పెయిర్ వెంకటేష్, ఐశ్వర్య రాజేష్ జంటగా అలరించిన రొమాంటిక్ ట్రాక్. భాస్కరభట్ల రచించిన ఈ పాట భార్యాభర్తల మధ్య చిలిపి సరదాలని అందంగా ప్రజెంట్ చేసింది. వారు షేర్ చేసుకునే ఆప్యాయత, ప్రేమను ప్రదర్శిస్తూనే, ఒక బాండింగ్ లో హ్యుమరస్ ఆర్గ్యుమెంట్స్ ని హైలైట్ చేస్తుంది. ఈ పాట జానపదం టచ్ ని కలిగి ఉంది, భీమ్స్ సిసిరోలియో అద్భుతంగా కంపోజ్ చేశారు. రమణ గోగుల యూనిక్ స్టయిల్ మెలోడీకి అదనపు ఆకర్షణ తీసుకొచ్చింది. మధు ప్రియ మెస్మరైజ్ చేసే వాయిస్ పాట ఆకర్షణను మరింత పెంచింది. వెంకటేష్ , ఐశ్వర్య రాజేష్ భార్యభర్తలుగా బ్యూటీఫుల్ కెమిస్ట్రీ షేర్ చేసుకున్నారు. గోదారి గట్టు సాంగ్ సినిమా మ్యూజికల్ ప్రమోషన్‌లకు బ్లాక్‌బస్టర్ బిగినింగ్ అందిస్తూ ఆల్బమ్‌లోని తర్వాతి పాటలపై అంచనాలు పెంచింది.



## 50 రోజుల చేరువలో 'సి 202'

మైటీ ఒక్ పిక్చర్స్ బ్యానర్ పై మనోహరి కె ఎ నిర్మాతగా మున్నా కాశీ హీరోగా నటించి దర్శకత్వం వహించిన హర్రర్ థ్రిల్లర్ చిత్రం 'సి 202' అక్టోబర్ 25న విడుదలై ఆరు వారాలుగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన పట్టణాలు అయినా విజయవాడ, విశాఖపట్నం, ఏలూరు, రాజమండ్రి, కాకినాడ మరియు ఇతర ప్రాంతాల్లో విజయవంతంగా ప్రదర్శింపబడుతోంది. మరో వరం తో 50 రోజుల మైలు రాయిని చేరుకుంటుంది. ఈ సందర్భంగా హీరో దర్శక నిర్మాత మున్నా కాశీ మాట్లాడుతూ "సి 202 చిత్రం అక్టోబర్ 25న రెండు తెలుగు రాష్ట్రాల్లో విడుదల అయింది. మంచి రివ్యూస్ మరియు మౌత్ టాక్ తో ప్రేక్షకుల ఆదరణ పొంది ఆరు వారాలుగా విజయవంతంగా ప్రదర్శింపబడుతోంది. ఇప్పుడు మా చిత్రం ఏడో వరం లోకి ప్రవేశించింది. ఇప్పటికే 50 లక్షల షేర్ వసూళ్లు చేసింది. మరో వారం రోజుల్లో 50 రోజుల మైలురాయి చేరుకుంటుంది. మా సి 202 చిత్రాన్ని ఆదరించిన ప్రేక్షకులకు మా ధన్యవాదాలు. చూడని వారు మీ సమీప థియేటర్ లో నేడే చూడండి" అని తెలిపారు.